RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 265 గురువారం, ఫిబ్రవరి 12 2026, పేజీలు - 8 వెల : 3/-




# ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్

– రాష్ట్రవ్యాప్తంగా 116 పుర, 7 కార్పొరేషన్లలో ముగిసిన పోలింగ్

– పలుచోట్ల స్వల్ప ఘర్షణలు – ఉదయం మందపొడిగా సాగినా మధ్యాహ్నం తరువాత ఊపందుకున్న పోలింగ్



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో పుర, నగరపాలక ఎన్నికల్లో ఓటరు చైతన్యం వెల్లివిరిసింది. 116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లలోని 2,981 వార్డుల్లో పోలింగ్ నిర్వహించగా అక్కడక్కడ చెదురు మదురు ఘటనలు మినహా ఓటింగ్ ప్రశాంతంగా సాగింది. సాయంత్రం 5 గంటల లోపు క్యూలైన్లలో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. నాయకులు, యువత, వృద్ధులు, మహిళలు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. 60 శాతానికి మించి పోలింగ్ నమోదైనట్లు అధికారులు అంచనావేస్తున్నారు. ఫిబ్రవరి 13వ తేదీన ఓట్ల లెక్కింపు అనంతరం అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ : మున్సిపాల్టీలు, కార్పొరేషన్లకు నిర్వహించిన ఎన్నికలు చెదురుమదురు ఘటనల మధ్య ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ కోసం రాష్ట్రవ్యాప్తంగా 8,203 పోలింగ్ కేంద్రాలు, 16,031 బ్యాలెట్ బాక్సులను ఎస్?ఈసీ ఏర్పాటు చేసింది. ఉదయం మందకొడిగా సాగిన పోలింగ్ ఆ తర్వాత పుంజుకుంది. పెద్దసంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తమ నిర్ణయాన్ని బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాల్టీలు 2,582 వార్డుల్లో కౌన్సిలర్ల ఎన్నిక కోసం ఓటింగ్ నిర్వహించారు. ఇప్పటికే తొమ్మిది పురపాలికల్లోని 12 వార్డుల్లో పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మక్తల్ మున్సిపాల్టీలోని ఆరో వార్డులో బీజేపీ అభ్యర్థి మహదేవప్ప బలవన్మరణానికి పాల్పడటంతో అక్కడ ఎన్నిక నిర్వహించలేదు. అన్ని మున్సిపాల్టీల్లో కలిపి 10,719 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. పుర ఎన్నికలకు సంబంధించి 6,017 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. 21174 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు : రాష్ట్రంలోని 7 కార్పొరేషన్లకు ఎన్నికలను నిర్వహించారు. మొత్తం 414 వార్డులకు గాను రెండుచోట్ల ఏకగ్రీవం కావడంతో 412 డివిజన్లలో ఎన్నికల కోసం 21,174 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. కరీంనగర్, రామగుండం, నిజామాబాద్, మహబూబ్‌నగర్, కొత్తగూడెం, మంచిర్యాల, నల్గొండ కార్పొరేషన్లలో 2,225 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. కాంగ్రెస్ 410, బీఆర్‌ఎస్ 401, బీజేపీ 382 అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఆమ్‌ఆద్మీ పార్టీ 12, బీఎస్పీ 44, సీపీఎం 10, ఎంఐఎం 62, ఫార్వర్డ్ బ్లాక్ 122, సీపీఐ 65, జనసేన 81, ఇతర పార్టీలు 55 స్థానాల్లో పోటీ చేయగా 578 మంది ఇండిపెండెంట్లు బరిలో నిలిచారు. మహబూబ్‌నగర్, రామగుండం కార్పొరేషన్లలోని ఒక్కో వార్డుల్లో ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో కలిపి 52 లక్షల 17వేల 413 మంది ఓటర్లు ఉన్నారు.వెబ్‌కాస్టింగ్ ద్వారా ఓటింగ్ పర్యవేక్షించిన ఈసీ : రాష్ట్రంలోని 8,191 పోలింగ్ కేంద్రాల నుంచి ఓటింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. పోలింగ్ పూర్తి కావడంతో బ్యాలెట్ బాక్సులను భద్రపరిచేందుకు 137 స్ట్రాంగ్ రూంలు సిద్ధం చేశారు. ఎక్కడైనా రీపోలింగ్ అవసరమైతే గురువారం నిర్వహించనున్నట్లుగా తెలిసింది. శుక్రవారం ఉదయం 8గంటల నుంచి 136 కేంద్రాల్లో ఓట్లు లెక్కించి ఫలితాలను ప్రకటిస్తారు. ఈనెల 16వ తేదీన మున్సిపాల్టీల్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ కార్పొరేషన్లలో మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక జరగనుంది.పలుచోట్ల స్వల్ప ఘర్షణలు : పురపాలక ఎన్నికల సందర్భంగా పలుచోట్ల స్వల్ప ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో చెదురుమదురు ఘటనల మినహా పురపాలిక పోలింగ్ సజావుగా సాగింది. సంగారెడ్డిలో 34 వార్డు పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి చొక్కాను సీఐ పట్టుకోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి పోలింగ్ బూత్ వద్దకు చేరుకున్నారు.

# రేవంత్ రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు



హైదరాబాద్ : తెలంగాణ వ్యాప్తంగా (బుధవారం) మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. చెదురుమదురు ఘటనల మినహా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికల వేళ అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం సాగుతోంది. ఈ క్రమంలో గులాబీ పార్టీ శ్రేణులను ఉద్దేశిస్తూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామరావు ఆసక్తికర ట్వీట్ చేశారు. రేవంత్ రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ కేటీఆర్ ఫైర్ అయ్యారు.'మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని అరాచకాలు చేసినా వీరోచితంగా పోరాడిన గులాబీ సైనికులందరికీ పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు. ఆదిలాబాద్ నుంచి ఆలంపూర్ వరకూ పురపాలక సమరంలో మీరు కనబరిచిన పోరాట స్ఫూర్తి బీఆర్ఎస్‌కు కొండంత బలాన్నిచ్చింది, పార్టీలో ఆకాశమంత ఆత్మవిశ్వాసాన్ని నింపింది. రెండేళ్ల పాలనలో ఘోరమైన పరిపాలనా వైఫల్యాలను మూటగట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ ఓటమి భయంతోనే ఈ ఎన్నికల్లో ఇంతటి దౌర్జన్య కాండకు దిగారు. కాంగ్రెస్ పార్టీకి పంచాయతీ ఎన్నికల్లో మొదలైన పరాభవం, పట్టణాల్లోనూ తప్పదనే ఆందోళనతోనే అడుగడుగునా రేవంత్ రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు' అని కేటీఆర్( అన్నారు.'సీఎం రేవంత్ రెడ్డి అక్రమంగా లూటీచేసిన వేలకోట్ల ప్రజాధనంతో, ప్రజాతీర్పునే మార్చాలన్న ఈ కుట్రలను తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. పోలీసుశాఖను అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ శ్రేణులపై సాగించిన వేధింపుల పర్వానికి, దాడులకు రేవంత్ రెడ్డి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. ప్రజలకిచ్చిన హామీలను, మొత్తంగా పరిపాలనను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టిన పాపం రేవంత్ రెడ్డిని ప్రతినిత్యం వెంటాడుతూనే ఉంటుంది' అంటూ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# సీఐ శివకుమార్ సంగతి తేల్చేస్తా

## ఫ్రస్టేషన్‌లో పోలీసులపై జగ్గారెడ్డి బూతుపురాణం



సంగారెడ్డి :మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోతుందన్న ఫ్రస్టేషన్ ఆ పార్టీ సీనియర్ నేతల ప్రవర్తన చెబుతోంది. పోలింగ్ కేంద్రాల వద్దే ఓ వైపు కాంగ్రెస్ నేతల ప్రలోభాలు, మరోవైపు ఆ పార్టీ అభ్యర్థుల అత్యుత్సాహం.. ఎన్నికల్లో ఓటమి ఖాయమని చెప్పకనే చెబుతున్నాయి.తాజాగా సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోతున్నామని ఫ్రస్టేషన్‌లో పోలీసులపై బూతు పురాణం అందుకున్నాడు. సంగారెడ్డి మున్సిపాలిటీలోని 34వ వార్డు పోలింగ్ కేంద్రం వద్ద సీఐపై జగ్గారెడ్డి ఊగిపోయారు.రిగ్గింగ్ చేస్తున్నాడని చెబితే నా అభ్యర్థిని గల్ల వట్టి కొట్టిండు.. సీఐ శివకుమార్ మొగోడైతే ఈడికి రావాలి. సంగారెడ్డిలో ఏమన్నా లా అండ్ ఆర్డర్ సమస్య వస్తే ఆ సీఐగాడు, హోంగార్డు రావాలే. హోంగార్డులు మీరు ఏమనుకుంటున్నరు.. జగ్గారెడ్డి ఎవరంటారు.. నా క్యాండిడేట్‌ను గల్లవట్టి ఫోజులు కొడతాంటే నేను ఊరుకోను. సీఐ సంగతి నేను తేల్చేస్తా.. అరే ఓ హోంగార్డు ఒక అమ్మకు అయ్యకు పుట్టి ఉంటే రారా నా కొడుకా.. అంటూ జగ్గారెడ్డి తీవ్ర స్థాయిలో పోలీస్ అధికారులపై విరుచుకుపడిన వీడియో ఇప్పుడు నెట్టింట హల్ చల్ చేస్తోంది. అసలేం జరిగిందంటే..?మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఈ రోజు సంగారెడ్డి పట్టణంలోని 34వ వార్డు ఇందిరా కాలనీలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సీసీఎస్ సీఐ శివకుమార్, ఇతర సిబ్బంది విధులు నిర్వహిస్తుండగా ఎన్నికల నిబంధనలో భాగంగా మొబైల్ ఫోన్ తీసుకురావద్దని చెప్పడంతో తూర్పు జగ్గారెడ్డి తన కార్యకర్తను ఆపుతారా..? అంటూ ఆగ్రహావేశానికి లోనై సీఐ శివకుమార్, హోంగార్డు చెన్నయ్య పై వ్యక్తిగత దూషణలతో వారి కుటుంబ సభ్యులకు, పోలీసు పరువు ప్రతిష్టలకు భంగం బాటిల్లే విధంగా విధులకు ఆటంకం కలిగిస్తూ దుర్భాషలాడారు. ఇలా రాజకీయ నాయకులు అనునిత్యం దాడులు చేస్తూ మా విలువలను దిగజార్చుతున్నారని.. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న పోలీసులకు పోలీస్ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలబడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# మార్కెట్ రేట్ కి కొంటాం

## భూసేకరణకు సర్కార్ నోటిఫికేషన్



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు క్షేత్రస్థాయిలో అడుగులు వేస్తోంది. ఈ ప్రాజెక్టు అభివృద్ధి పనుల కోసం మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ బుధవారం (ఫిబ్రవరి 11, 2026) అధికారికంగా భూసేకరణ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. రంగారెడ్డి జిల్లాలోని గండిపేట మండలం, హైదరాబాద్ జిల్లాలోని గోల్కొండ మండలాల పరిధిలో భూసేకరణ ప్రక్రియను ప్రారంభించినట్లు ప్రభుత్వం ప్రకటించింది.తొలి విడతలో 50 ఎకరాల సేకరణఈ ప్రాజెక్టులో భాగంగా మొదటి విడతలో సుమారు 50 ఎకరాలకు పైగా భూమిని సేకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఫేజ్ ఏ1: హిమాయత్ సాగర్ నుండి గాంధీ సరోవర్ వరకు (9.2 కిలోమీటర్లు).ఫేజ్ ఏ2: ఉస్మాన్ సాగర్ నుండి గాంధీ సరోవర్ వరకు (11.8 కిలోమీటర్లు). ఈ ప్రాంతాల్లోని నిర్దేశిత సర్వే నంబర్ల జాబితాను అధికారులు విడుదల చేశారు. భూసేకరణ చట్టం–2013 నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియ కొనసాగుతుందని, భూములు కోల్పోయే యజమానులకు ప్రస్తుత మార్కెట్ విలువ ఆధారంగా నష్టపరిహారం చెల్లించనున్నట్లు ప్రభుత్వం హామీ ఇచ్చింది.అభ్యంతరాలకు అవకాశం.. పత్రాల సమర్పణనోటిఫికేషన్ జారీ అయిన నేపథ్యంలో, భూ యజమానులు తమ హక్కుల పత్రాలను (పట్టా పాసుపుస్తకాలు, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు) నిర్ణీత సమయంలోగా అధికారులకు సమర్పించాలని సూచించారు. ఈ భూసేకరణపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే, లిఖితపూర్వకంగా తెలియజేయడానికి అవకాశం కల్పించారు.55 కిలోమీటర్ల మేర మెగా ప్రాజెక్టు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లాల పరిధిలో మొత్తం 55 కిలోమీటర్ల మేర మూసీ నది అభివృద్ధి పనులు జరగనున్నాయి.వ్యాప్తి: గండిపేట నుండి గౌరెల్లి వరకు మొత్తం 14 మండలాలు, 46 గ్రామాల పరిధిలో ఈ పనులు సాగుతాయి.లక్ష్యం: నది శుద్ధీకరణతో పాటు ఇరువైపులా పర్యాటక కేంద్రాలు, వాకింగ్ ట్రాక్‌లు, సైకిల్ ట్రాక్‌లు, అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాల కల్పన.2026 ఉగాది పర్వదినం నాటికి ఈ ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇందుకోసం ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ) నుండి రూ. 4,100 కోట్ల రుణాన్ని కూడా ప్రభుత్వం ఇప్పటికే పొందింది.

# గతంలో ఓ ప్రతినిధి బృందంలో భాగంగా ఎప్‌స్టీన్‌ను కలిశాను



న్యూ ఢిల్లీ :సంచలనం సృష్టిస్తున్న ఎప్‌స్టీన్ వ్యవహారంలో సంబంధం ఉందంటూ లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను కేంద్ర మంత్రి హర్దీప్‌సింగ్ పూరీ తీవ్రంగా ఖండిం చారు. ఆయన చేసిన ఆరోపణలతో తనకు ఎలాంటి సంబంధం లేదని వెల్లడించారు. ఓ ప్రతినిధి బృందంలో భాగంగా గతంలో మూడు, నాలుగు సందర్భాల్లో ఎప్‌స్టీన్‌ను కలిశానని చెప్పారు. ఎప్‌స్టీన్‌తో జరిపిన సంభాషణలకు, అతడితో ముడిపడిన నేరాలకు ఎటువంటి సంబంధం లేదని వెల్లడించారు. తాము 'మేక్ ఇన్ ఇండియా' గురించి కేంద్రమంత్రి పూరీ వివరించారు. అంతకు ముందు బడ్జెట్‌పై ప్రసంగం సందర్భంగా రాహుల్ గాంధీ ఎప్‌స్టీన్ ఫైల్స్ గురించి మాట్లాడారు. ఈ క్రమంలోనే కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్ పూరీ పేరు కూడా రాహుల్ గాంధీ ప్రస్తావించారు.

# పుర పోలింగ్ కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఓటు



హైదరాబాద్: తెలంగాణలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తన నియోజకవర్గం కొడంగల్?లోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఓటు వేశారు. అనంతరం అక్కడి నుంచి హైదరాబాద్ చేరుకుని, శంషాబాద్ నుంచి దిల్లీకి బయలుదేరారు. ఖమ్మం జిల్లా మధిరలోని 9వ వార్డులో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇంకా ఎవరెవరు, ఎక్కడెక్కడ ఓటు వేశారంటే ప్రణాళిక వేసుకుని వెళ్తున్నాం : ఓటు వేసిన అనంతరం ఉపముఖ్యమంత్రి భట్టి మాట్లాడుతూ ప్రపంచీకరణ తరువాత గ్రామాలు పట్టణాలుగా రూపాంతరం చెందుతున్నాయన్నారు. ఈ పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రభుత్వం పట్టణాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రణా ళికాబద్ధంగా ముందుకు పోతుందని తెలిపారు. 2047 కల్లా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రాన్ని తీర్చిదిదెందుకు క్యూర్, ప్యూర్, రేర్ విభాగాలుగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు పోతున్నామని వెల్లడించారు.చెరువులను ఆక్రమణదారుల నుంచి విముక్తి కల్పించి పార్కులు, చెరువులను టూరిజం ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. తమ ప్రభుత్వంలో 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామన్న భట్టి గ్రామీణ ప్రాంతాల యువత పోటీ పరీక్షల కోసం హైదరాబాద్ వెళ్లకుండా నియోజకవర్గ కేంద్రాల్లోని ఆన్లైన్లో ఉచితంగా శిక్షణ పొందేందుకు అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.ప్రజాస్వామ్యంలో ఓటు ఆయుధం : సిద్దిపేట హుస్నాబాద్‌లో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్? కుటుంబసభ్యులతో కలిసి ఓటు వేశారు.

# దేవుడంటే విశ్వాసం లేదు జగన్ అండ్ కో పై సీఎం చంద్రబాబు ధ్వజం



అమరావతి: వైసీపీ అధినేత జగన్‌పై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క తిరుపతిలోనే కాదని.. అన్ని దేవాలయాల్లోనూ జగన్ హయాంలో ఇష్టారాజ్యంగా వ్యవహరించారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తుందని స్పష్టం చేశారు. అన్ని మతాల సెంటిమెంట్లు ముఖ్యమన్న విషయాన్ని కూటమి నేతలు గుర్తుంచుకోవాలని సూచించారు. వైసీపీ హయాంలో రామ తీర్థంలో రాముడి తల నరికారని ఆగ్రహించారు.అసెంబ్లీకి అందరూ రావాల్సిందే.ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం ఉదయం 10:00 గంటలకు ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీఏ శాసనసభ పక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'అసెంబ్లీ సమావేశాలకు ప్రతి ఒక్కరూ ఉదయం 9:00 గంటలకు అందరూ హాజరు కావాల్సిందే. ఉదయం 9:00 గంటల నుంచి 10:00 గంటల వరకే ప్రశ్నోత్తరాలు ఉంటాయి. నేను ప్రతి ఒక్కటీ గమనిస్తూనే ఉన్నా.. కూటమి పక్షాల అధినేతలుగా ఉన్న మా మధ్య ఎలాంటి విభేదాలూ లేవు. మేమంతా ఐక్యతగా ఉన్నాం. అభివృద్ధే మా లక్ష్యం. 40 మంది టీడీపీ ఎమ్మెల్యేలను పిలిపించుకుని వారితో మాట్లాడి, వారి పనితీరును సమీక్షిస్తాం. మేం పరిష్కరించాల్సిన సమస్యలు ఏమైనా ఉంటే చెప్పండి' అని చెప్పారు.టీడీపీ నేతలు ఇష్టం వచ్చినట్లు నోరుజారి మాటాడవద్దు సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. 'మనం 5 కోట్ల మంది ప్రజలకు జవాబుదారీ అనే విషయం గుర్తు పెట్టుకోవాలి. ప్రతి రోజు అందరూ అసెంబ్లీ కు రావాల్సిందే. గవర్నర్ ప్రసంగం నేను రెండున్నర గంటలు స్టడీ చేశాను. ఇప్పటివరకు మనం చేసిన అభివృద్ధి పనుల గురించి చర్చించాల్సిన అవసరముంది.

# పవన్ కళ్యాణ్‌తో ఏపీలో పొత్తు, తెలంగాణలో కాదు



హైదరాబాద్: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పాల్గొంటారని గతంలో వార్తలు వచ్చాయి. ఈనెల 7, 8వ తేదీల్లో తెలంగాణలో పవన్ కళ్యాణ్ పర్యటించి.. జనసేనతోపాటు బీజేపీ అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహిస్తారని ఆ పార్టీ కూడా ప్రకటన విడుదల చేసింది. అయితే చివరి నిమిషంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయ పరిస్థితి దృష్ట్యా పవన్ కళ్యాణ్ పర్యటన రద్దు అయింది. ఇక్కడి వరకు బాగానే ఉన్నా పవన్ కళ్యాణ్ బీజేపీ అభ్యర్థుల తరఫున ప్రచారం చేస్తారనే వార్తలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. బీజేపీ అగ్రనేతలే పవన్ కళ్యాణ్ పర్యటనను వ్యతిరేకించినట్లు తెలుస్తోంది.పవన్ కళ్యాణ్ బీజేపీ అభ్యర్థుల తరఫున ప్రచారం చేస్తారనే వార్తలను ఇటీవలె కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. అదంతా అసత్య ప్రచారం అని కొట్టిపారేశారు. తాజాగా బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ కూడా అదే రకమైన వార్తలు చేశారు. బీజేపీకి, జనసేనకు ఆంధ్రప్రదేశ్‌లో పొత్తు ఉందని.. కానీ తెలంగాణలో లేదని తేల్చి చెప్పారు. బీజేపీకి ఏ పార్టీ, ఏ వ్యక్తి మద్దతు అవసరం లేదని స్పష్టం చేశారు.

# కీసర బ్రహ్మోత్సవాల్లో సమీక్షా కార్యక్రమం లో మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వాన్

**- పాల్గొన్నా డి సి ఎన్ వసంత**

కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా కీసర మండలం శ్రీ రామ లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కీసర గుట్ట నందు జరుగుతున్నటువంటి పనులను పర్యవేక్షించుటకు గాను మల్కాజ్ గిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వాన్ రావడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో డిప్యూటి కమీషనర్ ఎన్ వసంత , ఎస్ ఇ లక్ష్మణ్ , డి ఇ లు మాధవ చారి, సంతోష్ ఏ ఇ అనిల్, అఖిల్ మరియు ఏ ఎం సి గంగన్న పాల్గొనడం జరిగినది.







# విద్యా అవకాశాలతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది.

**-విద్యా విధానం లో కేరళ విధానాన్ని అనుసరించాలి.**

**- రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఉచిత విద్యా విధానాన్ని అమలు చేయాలి. రవిరాజ్ రాథోడ్.**

కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా తెలంగాణలో కూడా కేరళ తరహాలో డిగ్రీ స్థాయి వరకు పూర్తిస్థాయిలో ఉచిత విద్యను అమలు చేయాలని ఎన్‌బీఎంఐ మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్ డిమాండ్ చేశారు.కేరళ ప్రభుత్వం 2026--27 బడ్జెట్‌లో డిగ్రీ విద్యను పూర్తిగా ఉచితంగా ప్రకటించడం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో కూడా ప్రభుత్వ మరియు ప్రభుత్వ సహాయంతో నడిచే డిగ్రీ కళాశాలల్లో ట్యూషన్ ఫీజులను పూర్తిగా రద్దు చేసి, పేద, మధ్యతరగతి విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించాలని ఆయన సూచించారు.విద్యపై పెట్టుబడి పెడితే



సమాజం మొత్తం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా చాలా మంది విద్యార్థులు మధ్యలోనే చదువు మానేస్తున్నారని, అలాంటి పరిస్థితులకు శాశ్వత పరిష్కారం ఉచిత డిగ్రీ విద్యేనని రవి రాజ్ రాథోడ్ తెలిపారు. యువతకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని, రాష్ట్రం జ్ఞాన ఆధారిత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై తెలంగాణ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, తక్షణమే విధాన నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.

# ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు

**- ఓటు హక్కును వినియోగించుకున్న 16 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సద్ది సుదర్శన్ రెడ్డి**






మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్ ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని నూతనకల్ లో ఉదయం 7 గంటలు నుండే ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్దకు బారులు తీరారు. 24 వార్డులకు 15వ వార్డు (90%) శాతం పోలింగ్ నమోదు మరియు,16 వార్డుల్లో పెద్ద ఎత్తున ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు,( 83%)శాతం పోలింగ్ నమోదు అన్నట్లు, 21వ వార్డు (65%) 22వ వార్డు (75%) శాతం నమోదు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి ఎలాంటి అవాంచనీయ ఘటనలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి సూచించారు. 16 వార్డు అభ్యర్థి కుటుంబ సమేతంగా పోలింగ్ కేంద్రానికి వచ్చిఓటు హక్కు వినియోగించుకున్నారు.అనంతరం పటిష్ట భద్రత మధ్య బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూం కి తరలించారు. ఈ నెల 13 తేదీన ఓట్ల లెక్కింపు డబిల్ పూర్ బైబిల్ కాలేజీ వద్ద జరుపబడును.

# ప్రశాంతంగా ముగిసిన తూప్రాన్ మున్సిపల్ పోలింగ్ : కమిషనర్ గణేష్ రెడ్డి

**- డి.ఎస్.పి నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో పటిష్ట భద్రత ఏర్పాటు..**






తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : :సాధారణ మున్సిపల్ ఎన్నికలు తూప్రాన్ లో ప్రశాంతంగా ముగిసాయి. బుధవారం జరిగిన ఎన్నికలలో తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని జిల్లా జిల్లా పరిషత్ పాఠశాలలో, చిల్డ్రన్స్ హై స్కూల్ లో, ఏకో ఫ్రెండ్లీ ( గ్రీన్)పోలింగ్ కేంద్రాలను పచ్చదానంతో అందంగా ఓటరు ల కొరకు తూప్రాన్ మున్సిపల్ పాతూరి గణేష్ రెడ్డి ప్రత్యేకంగా ఏర్పాటు చేయించారు, ఏర్పాటు చేశారు, తూప్రాన్ మున్సిపల్ లోని 16 వార్డులకు 32 పోలింగ్ బూత్ లు ఏర్పాటు చేయగా మున్సిపల్ పరిధిలో 81.30 శాతం పోలింగ్ నమోదు జరిగినట్లు, మొత్తం 20259 ఓట్లకు గాను 16470 ఓట్లు పోల్ అవడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు.అందులో మహిళలు 8411 ఓట్లు -( 81.64 శాతం) మరియు పురుషులు 8059 ఓట్లు -( 80.94 శాతం) ఓటింగ్ జరిగిందని తెలిపారు.16 వార్డులలో ఎలాంటి అవాంఛనియ ఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు. అనంతరం పటిష్ట భద్రత మధ్య బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూం కి తరలించారు. ఈ నెల 13ష్ట తేదీన ఓట్ల లెక్కింపు జరగనుంది. మొత్తం 16 వార్డు స్థానాలకు 64 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. డిఎస్పి నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికల కేంద్రాలలో తనిఖీ నిర్వహించి ఎలాంటి అవాంఛనీయులు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు, సీఐ రంగా కృష్ణ తన సిబ్బందితో అన్ని పోలింగ్ కేంద్రాలలో అప్పటికప్పుడు పరిశీలిస్తూ సిబ్బందికి తగు సూచనలు ఇస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రతను పరిశీలించి పోలింగ్ బాక్స్ లను స్ట్రాంగ్ రూమ్ కు పటిష్ట భద్రతతో తరలించారు,

# కౌంటింగ్ సిబ్బంది శిక్షణ తరగతులకు తప్పనిసరిగా హాజరు కావాలి

**జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్..**



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) మెదక్, రామాయంపేట, తూప్రాన్ నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు నియమితులైన కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ తెలిపారు. కౌంటింగ్ విధులకు నియమించబడిన సిబ్బందిని వారి సంబంధిత అధికారులు రెండు రోజులపాటు విధుల నుండి విడుదల చేయాలని ఆదేశించారు.కౌంటింగ్ శిక్షణ తరగతి 12.02.2026 తేదీన ఉదయం 10:30 గంటలకు మెదక్ వెస్లీ జూనియర్ కళాశాల, రామాయంపేట ఎంపీడీవో కార్యాలయం, నర్సాపూర్ బివి.ఆర్.ఐటి కళాశాల, తూప్రాన్ నోబెల్ ఫార్మసీ కళాశాలలో నిర్వహించబడుతుందని తెలిపారు. నియమితులైన సిబ్బంది అందరూ సమయానికి హాజరై శిక్షణలో పాల్గొనాలని సూచించారు.అలాగే, కౌంటింగ్ విధులు 13 02.2026 తేదీన ఉదయం 7:00 గంటలకు అదే ప్రాంగణంలో ప్రారంభమవుతాయని, అందరూ తప్పనిసరిగా హాజరై తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి ఒక్కరి సహకారం అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు

# గుమ్మడిదల మున్సిపల్ పై బిఆర్ఎస్ దే విజయం సిజిఆర్



గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 1,2వ వార్డులు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పోలింగ్ కేంద్రంలో 1 వార్డు అభ్యర్థి చిమ్ముల సద్య,గోవర్ధన్ రెడ్డి, 2వార్డు అభ్యర్థి పద్మ,వెంకటరామిరెడ్డి బుధ వారం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓటు హక్కును వినియోగించుకున్న ధన్యవాదాలు తెలిపారు గుమ్మడిదల మున్సిపాలిటీ 22 వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు టిఆర్ఎస్ పార్టీ గెలుపు కొరకు పనిచేసిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసిన ఫొటోస్ కు ధన్యవాదాలు తెలిపారు.

# సదాశివపేట పట్టణంలో 26వ వార్డులో ఓటు హక్కు వినియోగించుకున్న వీరశైవ లింగాయత్ సమాజం



సదాశివపేట వాస్తవ తెలంగాణన్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణములులోని 26వ వార్డులో ఓటు హక్కు వినియోగించుకున్న వీరశైవ లింగాయత్ సమాజం రాష్ట్ర నాయకులు తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ శివరాజ్ పాటిల్ గారువీరశైవ లింగాయత్ సమాజం జిల్లా సలహాదారులు అన్మిశెట్టి జయప్రకాశ్, రాచప్ప, ప్రవీణ్, రవణ అప్ప, వైద్యనాథ్ అనిల్ పాటిల్, సుకుమార్ ప్రశాంతమైన పోలింగ్ బూతులు ఎలాంటి అగైత్యాలు లేకుండా పోలింగ్ జరిగిందని ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజల నాయకులు పాల్గొన్నారు

# నాగారం శ్మశాన వాటికలో బోర్ మోటారునూ స్వంత ఖర్చులతో బాగు చేయించినా మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, బీజేపీ నాయకులు.





కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/మేడ్చల్ జిల్లా నాగారం డివిజన్ లో హిందూ స్మశాన వాటికలో గత 15 రోజులుగా బోరు కాలిపోవడంతో పట్టించుకునే వాళ్ళు ఎవరూ లేరు.నాగారం స్మశాన వాటికలో రోజుకు రెండు నుంచి మూడు చావులు జరుగుతాయి. మరియు మూడోద్దులు ,దినాలు నిత్యం జరుగుతుంటాయి. జిహెచ్ఎంసి అధికారులు కూడా పట్టించుకోకపోవడంతో సమస్య నాగారం బిజెపి మాజీ చైర్మన్ చంద్రారెడ్డి దృష్టికి రావడంతో వెంటనే స్పందించి బోరు కాలిపోవడంతో వెంటనే నాగారం బిజెపి నాయకులు దాదాపు 20వేల రూపాయలు వెచ్చించి బాగు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నక్క కిషోర్ గౌడ్, రాజు గౌడ్, ముద్రగణం శ్రీనివాస్, నాయకులు పాల్గొనడం జరిగింది.

# ప్రశాంతంగా ముగిసిన తూప్రాన్ మున్సిపల్ పోలింగ్

**- అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుల పటిష్ట భద్రత....**




తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : :సాధారణ మున్సిపల్ ఎన్నికలు తూప్రాన్ లో ప్రశాంతంగా ముగిసాయి. బుధవారం జరిగిన ఎన్నికలలో తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని జిల్లా జిల్లా పరిషత్ పాఠశాలలో, చిల్డ్రన్స్ హై స్కూల్ లో, ఏకో ఫ్రెండ్లీ ( గ్రీన్)పోలింగ్ కేంద్రాలను పచ్చదానంతో అందంగా ఓటరు ల కొరకు తూప్రాన్ మున్సిపల్ పాతూరి గణేష్ రెడ్డి ప్రత్యేకంగా ఏర్పాటు చేయించారు, ఏర్పాటు చేశారు, తూప్రాన్ మున్సిపల్ లోని 16 వార్డులకు 32 పోలింగ్ బూత్ లు ఏర్పాటు చేయగా మున్సిపల్ పరిధిలో 81.30 శాతం పోలింగ్ నమోదు జరిగినట్లు, మొత్తం 20259 ఓట్లకు గాను 16470 ఓట్లు పోల్ అవడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు.అందులో మహిళలు 8411 ఓట్లు -( 81.64 శాతం) మరియు పురుషులు 8059 ఓట్లు -( 80.94 శాతం) ఓటింగ్ జరిగిందని తెలిపారు.16 వార్డులలో ఎలాంటి అవాంఛనియ ఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు. అనంతరం పటిష్ట భద్రత మధ్య బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూం కి తరలించారు. ఈ నెల 13ష్ట తేదీన ఓట్ల లెక్కింపు జరగనుంది. మొత్తం 16 వార్డు స్థానాలకు 64 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు.తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో 32 కేంద్రాలకు పోలీసుల పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయించారు, అన్ని ఎలక్షన్ కేంద్రాలను సీఐ రంగాకృష్ణ తన సిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు

# మున్సిపల్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్

**- రాహుల్ రాజ్ దంపతులు**



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ గాంధీనగర్ వార్డ్ నెంబర్ -18 పోలింగ్ స్టేషన్ నెంబర్ 35 వద్ద కలెక్టర్ దంపతులు సామాన్య ఓటరుల్లా వరుసలో నిలబడి ఓటు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రానికి చేరుకుని నిర్భయంగా ఓటు వేయాలని, స్థానిక స్వపరిపాలనలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్-తిరుపతి ప్రయాణికులకు రైల్వే గుడ్ న్యూస్ రేపు మాత్రమే



హైదరాబాద్ :హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే ఓ గుడ్ న్యూస్ చెప్పింది. ఈ మార్గంలో ప్రయాణికుల రద్దీ అంతకంతకూ పెరుగుతున్న నేపథ్యంలో రేపు ఓ ప్రత్యేక రైలు నడుపుతోంది. ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో ఇలా ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. అలాగే ఈ రైలు బయల్దేరే సమయాలు, హాల్ట్ లు, ఇతర వివరాలను కూడా ఎక్స్ లో ట్వీట్ చేసింది. కాబట్టి కాచిగూడ నుంచి తిరుపతి వెళ్లే ప్రయాణికులు వీటిని గమనించాల్సి ఉంటుంది.కాచిగూడ నుంచి తిరుపతికి ప్రత్యేక రైలు నంబర్ 07511 ను రేపు (ఫిబ్రవరి 12) న నడపాలని అధికారులు నిర్ణయించారు. ఇది కేవలం వన్ వే ట్రైన్ మాత్రమే. కాచిగూడలో ఈ ఎక్స్ ప్రెస్ రైలు రాత్రి 10.40కి బయలుదేరుతుంది. ఇది మరుసటి రోజు (ఫిబ్రవరి 13)న ఉదయం 10 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. అలాగే ఈ రైలుకు ఉందా నగర్, షాద్ నగర్, జడ్చర్ల మహబూబ్ నగర్, వనపర్తి రోడ్డు, గద్వాల్, కర్నూలు సిటీ, డోన్, గుత్తి, తాడిపత్రి, యర్రగుంట్ల, కడప, ఒంటిమిట్ట, రాజంపేట, రేణిగుంట స్టేషన్లలో హాల్ట్ లు ఇచ్చారు. ఇందులో థర్డ్ ఏసీ, చైర్ కార్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్ లు ఉంటాయి.కాబట్టి రేపు కాచిగూడ నుంచి తిరుపతికి ప్లాన్ చేసుకునే ప్రయాణికులు టికెట్లు బుక్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నారు. ఈ మార్గంలో ఇప్పటికే పెరుగుతున్న రద్దీతో ప్రయాణికులకు టికెట్లు అందడం లేదు. దీంతో ఈ ప్రత్యేక రైలును కేవలం ఒకవైపుకే నడుపుతున్నారు. తిరుపతి నుంచి తిరుగు ప్రయాణంలో మాత్రం ప్రస్తుతం బాగానే రైళ్లు అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు మరికొన్ని ప్రత్యేక రైళ్లను కూడా వివిధ రైల్వే నడుపుతోంది.

# హైదరాబాద్ అరుణాచలం..
## అతి తక్కువ ధరకే బెస్ట్ ప్యాకేజీ..

హైదరాబాద్ :మహా శివరాత్రిని పురస్కరించుకుని అనేకమంది భక్తులు జ్యోతిర్లింగాల దర్శనానికి వెళ్తుంటారు. అలాంటి వారికోసం బెస్ట్ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ టూర్ లో భాగంగా తక్కువ ధరకే ప్రముఖ పుణ్యక్షేత్రాలను దర్శించుకోవచ్చు. ఈ దివ్య దక్షిణ యాత్ర, జ్యోతిర్లింగాల దర్శనం ప్రత్యేక రైలు టూర్ ఫిబ్రవరి 21 నుంచి ప్రారంభం కానుంది. ఈ యాత్ర మొత్తం 7 రాత్రులు, 8 రోజుల పాటు సాగనుంది. ఈ టూర్ లో భాగంగా అరుణాచలం, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, తిరువనంతపురం, తిరుచ్చి, తంజావూరు వంటి పవిత్ర క్షేత్రాలను దర్శించుకోవచ్చు.



దివ్య దక్షిణ యాత్రలో భాగంగా సికింద్రాబాద్ నుంచి రైలు ప్రారంభం కానుంది. ఈ రైలు టికెట్ వివరాలు చూస్తే పెద్దలకు రూ.14,700 గా ఉంది. అలాగే 5 నుంచి 11 ఏళ్ల పిల్లలకు రూ.13,800ల టికెట్ ధరను అధికారులు నిర్ణయించారు. ఇక కంఫర్ట్ క్లాస్ అయితే పెద్దలకు రూ. 28,700, చిన్నారులకు రూ.27,400 గా నిర్ణయించారు.ఈ టూర్ లో అరుణాచలం, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, త్రివేంద్రం, తిరుచ్చి, తంజావూరు.. తదితర ప్రముఖ క్షేత్రాలను సందర్శించే అవకాశం ఉంది. ఇక ఈ పర్యటన మొత్తం 7 రోజులు, 8 రాత్రులుగా ఉంటుంది. ఇందుకు సంబంధించిన రైలు.. సికింద్రాబాద్, జనగామ, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట స్టేషన్లలో ఆగుతుంది. ఈ స్టేషన్లలో ఏదైనా స్టేషన్ నుంచి మీరు రైలు ఎక్కే అవకాశం ఉంది.ఇక ఫిబ్రవరి 21న మధ్యాహ్నం 12 గంటలకు సికింద్రాబాద్ నుంచి రైలు స్టార్ట్ అవుతుంది. మరుసటి రోజు ఉదయం 9 గంటల 15 నిమిషాల వరకు అరుణాచలం చేరుకుంటుంది. అక్కడి నుంచి భక్తులు వసతి గృహానికి వెళ్తారు. అనంతరం అరుణాచలం ఆలయాన్ని సందర్శిస్తారు. ఇక మూడో రోజు రామేశ్వరం ఆలయ దర్శనం ఉంటుంది. అలా రాత్రి రామేశ్వరంలోనే బస ఉంటుంది. నాలుగోరోజు రామేశ్వరం నుంచి మధురై వెళ్తారు. ఐదో రోజు రాక్ మెమోరియల్, గాంధీ మండపం, సన్ సెట్ పాయింట్ ను సందర్శిస్తారు. ఇక కన్యాకుమారిలోనే డిన్నర్, రాత్రి బస ఉంటుంది.ఇక ఆరో రోజు త్రివేంద్రం బయలుదేరుతారు. అక్కడ శ్రీ పద్మనాభస్వామి ఆలయం, కోవలం బీచ్ ను సందర్శిస్తారు. ఏడోరోజు బృహదీశ్వర ఆలయాన్ని సందర్శిస్తారు. అలా చివరగా సికింద్రాబాద్ కు తిరుగు ప్రయాణం అవుతారు. తంజావూరు రైల్వే స్టేషన్ లో రాత్రి 8 గంటలకు ట్రైన్ ఉంటుంది. ఎనిమిదో రోజు ప్రయాణంలోనే ఉంటారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు రాత్రి 9 గంటలకు రైలు చేరుకుంటుంది. దాంతో ఈ టూర్ ముగుస్తుంది. ఇక టూర్ కు సంబంధించిన పూర్తి వివరాల కోసం ఐఆర్‌సీటీసీ టూరిజం అధికారిక వెబ్ సైట్ ను సందర్శించండి.

# ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం గుడ్ న్యూస్

హైదరాబాద్ :ఉద్యోగులకు బిగ్ అప్డేట్. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆరోగ్య పథకంలో మార్పులకు సిద్ధమైంది. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులకు కొత్త ఆరోగ్య పథకం అమలు చేయనుంది. ఈ కొత్త పథకం పైన ఆరోగ్య శ్రీ ట్రస్టు సీఈవో, ఉన్నతాధికారులు, పలు ఉద్యోగ సంఘాలతో సమావేశం అవ్వాలని నిర్ణయించనున్నారు. పాత పథకంలో ఉన్న పలు లోపాలను సవరించి కొత్త ఆరోగ్య పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది.ప్రభుత్వం తీసుకొస్తున్న ఈ ఆరోగ్య పథకానికి 'న్యూ ఎంప్లాయీస్ హెల్త్ స్కీం'గా వ్యవహరించాలని నిర్ణయిచారు. ఈ పథకాన్ని అమలు చేసేందుకు ఎంప్లాయి హెల్త్ కేర్ ట్రస్ట్ (ఈహెచ్‌సీటీ) ఏర్పాటు కానుంది. అయితే ఇప్పటి వరకు ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగులకు నగదు రహిత ఆరోగ్య సేవలను రాజీవ్ ఆరోగ్య శ్రీ ట్రస్టు ద్వారా అందిస్తున్నారు. ఈ సేవలు నామమాత్రంగానే ఉన్నాయనే అభిప్రాయం ఉద్యోగుల్లో కనిపిస్తోంది.కాగా, బకాయిలు సరిగా చెల్లించకపోవడంతో ఈహెచ్ఎస్ కార్డులు కొన్నిచోట్ల చెల్లుబాటు కావడం లేదని ఉద్యోగులు ఫిర్యాదులు చేస్తున్నారు. మొదట నగదు చెల్లించి,



క్లెయిమ్ చేసుకుంటున్నప్పటికీ మొత్తం నగదు తిరిగి రావడం లేదన వాపోతున్నారు. దీంతో ఉద్యోగులు కాస్త ఇబ్బందులకు గురవుతున్న అంశాన్ని ప్రభుత్వం గుర్తించింది. ఈ క్రమంలోనే కొత్త ఆరోగ్య పథకాన్ని తీసుకురావాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో ఉద్యగుల కాంట్రిబ్యూషన్ పైనా తాజాగా కీలక ప్రతిపాదన చేసారు. ఉద్యోగుల భాగస్వామ్యంతోప్రభుత్వ తాజా నిర్ణయం మేరకు కొత్తగా అమలయ్యే పథకంలో ఉద్యోగుల బేసిక్ నుంచి ఒకటి న్నర శాతం నగదు భాగస్వామ్యంతో అమలు చేయాలని భావిస్తున్నారు. ఈ మేరకు కొత్త మార్గదర్శకాలు విడుదల చేసేందుకు సర్కారు సిద్ధమైనట్లు సమాచారం. ఒక ప్రభుత్వ ఉద్యోగికి రూ.50 వేల బేసిక్ ఉంటే నెలకు రూ.750 వరకు కొత్త పథకంలో ఉద్యోగి కాంట్రిబ్యూషన్‌గా చెల్లించాల్సి ఉంటుందని చెబుతున్నారు. గురువారం ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ పథకం అమలు విధి విధానాలపై పూర్తి స్పష్టత రానుంది.తొలుత ఈ పథకాన్ని బీమా విధానంలో అమలు చేయాలనుకున్నా తర్వాత ట్రస్టు విధానంలోనే అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్టు పర్యవేక్షణలోనే ఇది కొనసాగనుంది. ఉద్యోగుల బకాయిల విషయంలోనూ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతీ నెలా విడుదల చేస్తోంది. ఇక, ఆరోగ్య శ్రీ పథకంలోనూ కొత్త మార్పులు.. ఉద్యోగుల భాగస్వామ్యం తో కలిపి పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు ప్రభుత్వం సమాయత్తం అవుతోంది.

# శ్రీశైలం సహా 43 శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

శ్రీశైలం:మహా శివరాత్రి వేళ తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రముఖ శైవ క్షేత్రాలకు వెళ్లే భక్తుల కోసం పెద్ద సంఖ్యలో అదనపు బస్సులను ఏర్పాటు చేసింది. 43 శైవ క్షేత్రాలకు రాక పోకలు సాగించేందుకు ప్రత్యేక బస్సులు ప్రకటించింది. స్పెషల్ బస్సుల్లో ఆర్టీసీ టికెట్ ధరలను సవరించింది. మహాలక్ష్మీ పథకం ఈ బస్సుల్లోనూ అమలు కానుంది. హైదరాబాద్ లోని పలు ప్రాంతాల నుంచి శ్రీశైలం కు స్పెషల్ బస్సులను ఖరారు చేసింది. శివరాత్రి ప్రత్యేక బస్సులు ఈ నెల 14 నుంచి 16 వరకు అందుబాటులో ఉండను న్నాయి. మహా శివరాత్రి పర్వదినం వేళ భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. అందులో భాగంగా శ్రీశైలానికి 781, వేములవాడకు 416, ఏడుపాయలకు 249, కీసరగుట్టకు 326, వేలాలకు 127, కాళేశ్వరానికి 71తో పాటు రాష్ట్రంలోని కొమురవెల్లి, అలంపూర్, ఉమామహే శ్వరం, పాలకుర్తి, రామప్ప, తదితర ఆలయాలకు 273 ప్రత్యేక బస్సులను ఆర్టీసీ నడపనుంది.శ్రీశైలం కు పెద్ద సంఖ్యలో భక్తులు వెళ్లే అవకాశం ఉండటంతో.. హైదరాబాద్ లోని ఎంజీబీఎస్ తో పాటుగా




హైదరాబాద్ లోని ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్, ఐఎస్ సదన్, కె.పి.హెచ్.బి, బీహెచ్ ఈఎల్ నుంచి ప్రత్యేక బస్సులు భక్తులకు అందుబాటులో ఉండనున్నాయి. ప్రత్యేక బస్సుల్లో 1.5 టైమ్స్ వరకు టికెట్ ధరలను సవరించగా.. రెగ్యులర్ సర్వీస్ల టికెట్ చార్జీల్లో మాత్రం ఎలాంటి మార్పు లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. సవరించిన ఛార్జీలు ఈ నెల 14నుంచి 16తేది వరకు (మూడు రోజులు) నడిచే ప్రత్యేక బస్సులకు మాత్రమే అమల్లో ఉంటాయి.ప్రయాణీకులకు సమాచారం తెలిపే విధంగా స్పెషల్ సర్వీసులకు బస్సులకు ముందు భాగంలో డిస్ ప్లే బోర్డులను సైతం ఆర్టీసీ ఏర్పాటు చేసింది. గత శివరాత్రితో పోల్చితే ఈ సారి 208 బస్సుల ను అదనంగా సంస్థ నడపనుంది. మహాలక్ష్మీ పథకం అమల్లో భాగంగా పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలకు రాష్ట్రంలో ప్రయాణానికి ఉచిత బస్సు రవాణా సదుపాయం యధావిధిగా కొనసాగనుంది.

హైదరాబాద్ నుంచి శ్రీశైలంకు వెళ్లే ప్రత్యేక బస్సులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయాన్ని కూడా ఆర్టీసీ కల్పించింది. ముందస్తు బుకింగ్ చేసుకోవాలనుకునే వారు ద్వారా టికెట్స్ బుక్ చేసుకోవచ్చని అధికారులు సూచించారు. అదే విధంగా మహా శివరాత్రి స్పెషల్ బస్సులకు సంబంధించిన సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-2345 00 332లలో సంప్రదించవచ్చని ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.

## పచ్చని పందిళ్లు.. రంగురంగుల పూలుద : పోలింగ్ కేంద్రాలా లేక పెళ్లి మండపాలా



వరంగల్:వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట మున్సి పాలిటీ పరిధిలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో ప్రారంభమైంది. మొత్తం 12 వార్డులకు జరుగుతున్న ఈ ఎన్నికల్లో ఓటర్లను ఆకర్షించేందుకు అధికారులు వినూత్న ప్రయోగాలు చేశారు. సాధా రణంగా పోలింగ్ కేంద్రాలు అంటే కిక్కిరిసిన క్యూ లైన్లు, గంభీరమైన వాతావరణం కనిపిస్తుంది. కానీ ఇక్కడ పర్యావరణ స్పృహను పెంపొందించేలా హరిత పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం విశేషం.పచ్చదనంతో స్వాగతంపోలింగ్ కేంద్రాలన పచ్చని తోరణాలు, రంగురంగుల పూలతో అధికారులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. కేవలం అలంకరణకే పరిమితం కాకుండా.. పోలింగ్ కేంద్రం లోపల అంతా పచ్చదనంతో (గ్రీనరీ) నిండిపోయేలా మొక్కలను ఏర్పాటు చేశారు. ఓటు వేసి బయటకు వచ్చే ఓటర్లు తమ జ్ఞాపకాన్ని పదిలపరుచుకునేందుకు ప్రత్యేకంగా 'సెల్ఫీ పాయింట్స్' ఏర్పాటు చేశారు. అందమైన పూలతో అలంకరించిన ఈ పాయింట్ల వద్ద యువత, మహిళా ఓటర్లు ఆసక్తిగా ఫోటోలు దిగుతున్నారు.ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 20 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. ఈ 12 వార్డుల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి వివిధ పార్టీల నుంచి మొత్తం 50 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. మొత్తం 10,526 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఉదయం నుంచే ఓటర్లు స్వచ్ఛందంగా తరలివస్తుండటంతో పోలింగ్ కేంద్రాల వద్ద సందడి నెలకొంది.రాజకీయ సమీకరణాలు – భద్రతరాజకీయంగా చూస్తే, ఇక్కడ ప్రధాన పోటీ అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీల మధ్యే నెలకొంది. ఇరు పార్టీల నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో పోలింగ్ సరళిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.


ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించి, పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా పర్యవేక్షిస్తున్నారు.

## 3 కార్పొరేషన్లుగా జీహెచ్‌ఎంసీ, ఇక రాజధానిగా



హైదరాబాద్ :గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) స్వరూపం మారిపోయింది. నేటి నుంచి మూడు కార్పొరేషన్లుగా గ్రేటర్ కొనసాగనుంది. 300 డివిజన్లకు విస్తరించి మూడు కార్పొరేషన్లుగా విభజించింది. ఈ మూడు కార్పొరేషన్లకు కొత్త కమీషనర్లను నియమించింది. అదే విధంగా ఐఏఎస్ అధికారుల బదిలీల పైన ఉత్తర్వులు జారీ చేసింది. ప్రముఖ భవనాలన్నీ జీహెచ్ఎంసీ పరిధికే వచ్చాయి. రాజధాని నగరంగా జీహెచ్ఎంసీనే కొనసాగనుంది.నేటి నుంచి గ్రేటర్ హైదరాబాద్ మూడు కార్పోరేషన్లుగా కొత్త రూపం సంతరించుకుంది. దీంతో, ఇక నుంచి జీహెచ్ఎంసీతో పాటూ సైబరాబాద్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్లు గా రూపాంతరం చెందాయి. 3 కార్పొరేషన్లకు కమిషనర్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా సృజన, మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా వినయ్ కృష్ణారెడ్డి నియమితులయ్యారు.అయితే.. గ్రేటర్ కాల పరిమితి పూర్తి కావటంతో మూడు కార్పొరేషన్లకు స్పెషల్ ఆఫీసర్‌గా జయేష్ రంజన్ కు బాధ్యతలు అప్పగించారు. కొత్త పాలకమండలి వచ్చే వరకు స్పెషల్ ఆఫీసర్‌గా జయేష్ రంజన్ కొనసాగనున్నారు. అదే విధంగా మల్కాజ్‌గిరి జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఎస్.పంకజ ను నియమించారు. హైదరాబాద్ ఈడీగా సామ్రాట్ అశోక్, సైబరాబాద్ ఈడీగా ఎం.సంతోష్, లోక్‌భవన్ జాయింట్ సెక్రటరీగా కె.కిరణాచారి నియమితులయ్యారు.హైదరాబాద్ మొత్తం డివిజన్ల సంఖ్య 300కు చేరింది. 60 సర్కిళ్లు, 12 జోన్లతో పరిపాలన వ్యవస్థ ఉండనుంది. ఫిబ్రవరి 10న జీహెచ్ఎంసీ పాలకమండలి గడువు కూడా పూర్తైంది. దీంతో ప్రభుత్వం మూడు కార్పొరేషన్ల ఏర్పాటు పూర్తి చేసింది. ఇదే సమయంలో పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఎస్సీ అభివృద్ధి శాఖ ప్రత్యేక సీఎస్‌గా సవ్యసాచి ఘోష్ నియమితులయ్యారు. గిరిజన సంక్షేమ ప్రత్యేక సీఎస్‌గా సవ్యసాచి ఘోష్ కొనసాగనున్నారు.

## భాగ్యనగరంలో భారీ డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టు..



హైదరాబాద్, ఫిబ్రవరి 11: హైదరాబాద్ నగరంలో భారీగా గంజాయి రవాణా విక్రయానికి పాల్పడుతున్న నెట్‌వర్క్‌ను పోలీసులు గుట్టురట్టు చేశారు. వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్, ఎస్ఆర్ నగర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో 70 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసిన గంజాయి విలువ సుమారు రూ.35 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈ కేసులో ఒడిశాకు చెందిన మనీల్ దలబెహరా, ఇస్మాయిల్ రైతా అనే ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు.పోలీసుల వివరాల ప్రకారం.. మనీల్ దలబెహరా అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులతో ఒడిశాలో గంజాయి సాగు చేశాడు. ఆయన పండించిన గంజాయిని హైదరాబాద్‌లో విక్రయించాలని ప్లాన్ చేశాడు. ఈ క్రమంలో మేడ్చల్‌లో నివసిస్తున్న ఒడిశాకు చెందిన ఇస్మాయిల్ సహకారంతో నగరంలో మనీల్ దలబెహరా సరఫరా చేశాడు. ఇస్మాయిల్ ఓ ప్రైవేట్ పరిశ్రమలో పనిచేస్తూ.. గంజాయి విక్రయం నిర్వహిస్తున్నట్లు తమ విచారణలో వెల్లడైందని అన్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించామని, ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి 70 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నామని అన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు.. భూసేకరణ షురూ..



హైదరాబాద్, ఫిబ్రవరి 11: మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మూసీ అభివృద్ధికి భూసేకరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించింది. ఈ మేరకు మూసీ రివర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. దీని ప్రకారం ఫేజ్ ఏ1లో హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 9.2 కిలోమీటర్లు, ఫేజ్ ఏ2లో ఉస్మాన్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 11.8 కిలోమీటర్లు పరిధిలో భూసేకరణ చర్యలు చేపట్టనున్నారు అధికారులు.హైదరాబాద్, గోల్కొండ మండలం, రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పరిధిలో భూముల సేకరణ కోసం నోటిఫికేషన్ జారీ చేశారు. సుమారు 50 ఎకరాలకు పైగా భూమి సేకరించేందుకు ప్రక్రియ ప్రారంభమైంది. భూ యజమానులకు మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం అందించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఆయా యజమానులు తమ హక్కుల పత్రాలు(పట్టాలు, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు) నిర్దేశిత సమయంలో సమర్పించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఏమైనా అభ్యంతరాలుంటే నిర్ణీత సమయంలో తెలియజేయాలని అధికారులు సూచించారు.సర్వే నంబర్లు, గ్రామాల వారీగా పూర్తి జాబితాను కూడా ప్రకటించారు. 2013 నిబంధనల ప్రకారం.. ఈ భూసేకరణ ప్రక్రియను అధికారులు చేపట్టనున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, అభివృద్ధి పనులు దశలవారీగా కొనసాగనున్నాయి.

## గ్రూప్-1 మూల్యాంకనంలో అక్రమాలపై హైకోర్టు కీలక ఉత్తర్వులు





**అమరావతి, ఫిబ్రవరి 11:** ఏపీపీఎస్సీ గ్రూప్-1 ప్రధాన పరీక్ష జవాబుపత్రాల మూల్యాంకనంలో అక్రమాలపై రాష్ట్ర హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. మూల్యాంకనంలో చోటు చేసుకున్న అక్రమాలను నిగ్గు తేల్చేందుకు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్) ఏర్పాటుకు ధర్మాసనం ఆదేశించింది. అడిషనల్ డీజీ స్థాయి అధికారితో సిట్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది. రాష్ట్రం వెలుపల ఉన్న ఫోరెన్సిక్ నిపుణుల సహాయం తీసుకోవాలని స్పష్టీకరించింది. ఎంపికైన అభ్యర్థుల జవాబు పత్రాలు భద్రంగా ఉన్నాయా లేదా వాటిని ఎవరైనా ట్యాంపర్ చేశారా అనేది ఫోరెన్సిక్ నిపుణులతో పరిశీలించాలని న్యాయస్థానం సూచించింది.విజయవాడలో జరిగిన మూల్యాంకనం సమయంలో ఉపయోగించిన బార్‌కోడ్‌లు, అసలు ఓఎంఆర్ షీట్లలోని వివరాలు ఒకదానికొకటి సరిపోలుతున్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించాలని హైకోర్టు ఆదేశించింది. ఇప్పటికే ఎంపికై ఉద్యోగాలు చేస్తున్న అభ్యర్థులు.. దర్యాప్తును ప్రభావితం చేసే అవకాశమున్నందున వారందరినీ అప్రాధాన్య పోస్టులకు బదిలీ చేయాలని సీఎస్‌కు ఆదేశాలు జారీ చేసింది. మార్చి 16లోగా నివేదిక సమర్పించాలని సిట్‌ను ఆదేశించింది. ఈ కేసుకు సంబంధించి అనుబంధ పిటిషన్లను పరిష్కరించిన హైకోర్టు..
ప్రధాన వ్యాజ్యాలపై విచారణను వాయిదా వేసింది.

## జగన్ అవకాశం ఇవ్వకపోతే... సొంతంగా పోటీచేసి నా బలం చూపిస్తా: దువ్వాడ శ్రీనివాస్




**అమరావతి, ఫిబ్రవరి 11:** 'వైసీపీ నుంచి జగన్ అవకాశం ఇవ్వకపోతే... సొంతగా పోటీ చేసి నా బలం చూపిస్తా' అంటూ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. శాసనమండలిలో తన వాణి వినిపిస్తానని చెప్పారు. త్వరలోనే జగన్‌ను కలుస్తానని ఆయన పేర్కొన్నారు. టీటీడీ లడ్డూ వ్యవహారంలో భక్తుడి వైపు మాట్లాడతానని దువ్వాడ వ్యాఖ్యానించారు. అలాగే మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో నిర్మించాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు.అంతకముందు.. అసెంబ్లీ ఆవరణలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌ను పిలిచి మాట్లాడారు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి. ఈ సందర్భంగా జగన్ కాళ్లకు మొక్కారు దువ్వాడ. 'ఏం చేద్దామనుకుంటున్నావ్ శ్రీనివాస్?' అని దువ్వాడను జగన్ పలకరించగా.. ధర్మాన ప్రసాదరావుతో ఉన్న అంశాలపై మాట్లాడాలని తెలిపారు ఎమ్మెల్సీ. దీనిపై 'ఒకసారి కలవమని' చెప్పి వెళ్లిపోయారు జగన్. ఈ భేటీ దువ్వాడ భవిష్యత్తు రాజకీయాలపై ఆసక్తిని రేకెత్తిస్తోంది. జగన్‌తో ఆయనకు ఉన్న సాన్నిహిత్యం, పార్టీలో చేరే అవకాశాలు, సొంతంగా పోటీ చేయడం తదితర అంశాలు చర్చనీయాంశంగా మారాయి.

## మార్చి 7వరకు అసెంబ్లీ సమావేశాలు.. పలు అంశాలపై చర్చ




**అమరావతి, ఫిబ్రవరి 11 :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలనిర్వహణపై బిజినెస్ అడ్వైజరీ కమిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. మార్చి నెల 7వ తేదీ వరకు సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. ప్రతిరోజూ ఉదయం గం.9:00 నుంచి మధ్యాహ్నం గం.1:30 వరకు ఈ సమావేశాలు జరగనున్నాయి. ఈనెల 14న బడ్జెట్ సమావేశం నిర్వహించనుంది. 15, 16న సెలవులు కాబట్టి 17, 18వ తేదీల్లో బడ్జెట్‌పై చర్చ, 18న రాష్ట్ర పద్దుపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వివరణ ఉంటుంది.19వ తేదీ నుంచి 8 పనిదినాలు, డిమాండ్ల గ్రాంట్లపై అసెంబ్లీ బీఏసీ చర్చించనుంది ఈ నెల 28న శనివారం నాడు కూడా అసెంబ్లీ కార్యకలాపాలు యథావిధిగా కొనసాగనున్నాయి. మార్చి 1, 2, 3వ తేదీల్లో అసెంబ్లీకి సెలవు దినాలుగా నిర్ణయించింది. మార్చి 6, 7న బడ్జెట్‌పై మరోసారి చర్చించనున్నారు. ఆ తర్వాత అవసరం మేరకు అసెంబ్లీ సమావేశాలను పొడిగించాలా వద్దా అనే విషయమై అసెంబ్లీ బీఏసీ నిర్ణయిం చనుంది. అసెంబ్లీ సమావేశాల్లో రోజూ జీరో అవర్ నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది.

## 1వ తేదీ.. 11 మంది.. 11 నిమిషాలు ఉండి వెళ్లిపోయారుగా: స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**అమరావతి, ఫిబ్రవరి 11:** ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈరోజు (బుధవారం) ఉదయం ప్రారంభమవగా.. కేవలం 11 నిమిషాల్లోనే వైసీపీ సభ్యులు వాకౌట్ చేసి వెళ్లిపోయారు. ఉదయం 10:00 గంటలకు సభ మొదలైన వెంటనే గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉభయసభలను ఉద్దేశించి ప్రసం గించారు. గవర్నర్ ప్రసంగం సందర్భంగా సభకు హాజరైన వైసీపీ సభ్యులు.. కాసేపటికే నిరసన తెలుపుతూ బయటకు వెళ్లిపోయారు. ఈ ఘటనపై అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సరదా వ్యాఖ్యలు చేశారు.గవర్నర్‌కు వీడ్కోలు పలికి తిరిగి వచ్చే సమయంలో మీడియా ప్రతినిధులతో సభాపతి మాట్లాడుతూ.. 'వైసీపీ సభ్యులు 11వ తేదీన.. 11 మంది ఎమ్మెల్యేలు వచ్చి.. 11 నిమిషాలు మాత్రమే ఉండి సభ నుంచి వెళ్లిపోయారు. అంత కుమించి ఎక్కువ సమయం లేరుగా. అని అన్నారు. సభ్యులు సభా సంప్రదాయాలను పాటిస్తే మంచిదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు సూచించారు.

# అంబటికి బెయిల్.. రేపు విడుదలయ్యే అవకాశం




**గుంటూరు, ఫిబ్రవరి 11:** రాష్ట్ర మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత అంబటి రాంబాబుకు బెయిల్ మంజూరైంది. పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన కేసులో గుంటూరు ఎక్సైజ్ కోర్టు.. ఆయనకు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. అలాగే ఆయనపై పోలీసులు వేసిన కస్టడీ పిటిషన్‌నూ కొట్టివేసింది న్యాయస్థానం. ప్రస్తుతం.. రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న అంబటి.. ఈ బెయిల్‌తో రేపు(గురువారం) జైలు నుంచి విడుదలయ్యే అవకాశం ఉంది. అంబటికి బెయిల్ రావడంతో గుంటూరులోని ఆయన నివాసం వద్ద వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు, మాజీ మంత్రి అభిమానులు.. బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు.ఇటీవల, టీటీడీ లడ్డూ వివాదంలో ముఖ్యమంత్రి చంద్రబాబుపై అసభ్యకర వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో గుంటూరు నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో అంబటిపై కేసు నమోదు అయ్యింది. ఈ కేసులో అంబటిని అరెస్ట్ చేసిన పోలీసులు.. ఆయన్ను కోర్టులో హాజరుపరిచి రాజమండ్రి సెంట్రల్ జైలుకు రిమాండ్‌పై తరలించారు. ఈ కేసులో అంబటికి ఇప్పటికే బెయిల్ మంజూరు అయ్యింది. ఇదిలా ఉండగా, గత ఏడాది నవంబర్ 12న పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ అంబటి రాంబాబు ఆధ్వర్యంలో గుంటూరులో వైసీపీ నేతలు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసుల సూచనలను పట్టించుకోకపోవడంతో పాటు.. వారిపైనే దురుసుగా ప్రవర్తించారు అంబటి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.తాజాగా, సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యల కేసులో రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న అంబటిని గుంటూరు జిల్లా పట్టాభిపురం పోలీసులు పీటీవారెంట్‌పై ఎక్సైజ్ కోర్టులో హాజరుపరిచారు. దీంతో కోర్టు మాజీ మంత్రికి ఈనెల 20 వరకు రిమాండ్ విధించింది. ఈ కేసులో బెయిల్ కోసం అం బటి రాంబాబు పిటిషన్ వేయగా.. అందుకు ఎక్సైజ్ కోర్టు అను మతి ఇస్తూ.. షరతులతో కూడిన

# వైసీపీ కుట్రలపై అప్రమత్తంగా ఉండాలి.. అసెంబ్లీ సభ్యులకు పవన్ కల్యాణ్ దిశానిర్దేశం

**అమరావతి, ఫిబ్రవరి 11:** వైసీపీ.. హిందూ మతాన్ని రాజకీయంగా వాడుకోవాలని చూస్తోందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోపించారు. దక్షిణ భారతదేశంలో ప్రతి ఒక్కరూ మతాన్ని గౌరవిస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం ఎన్డీఏ శాసనసభ పక్ష సమావేశం జరిగింది. అసెంబ్లీ కమ్యూనిటీ హాల్లో జరిగిన ఈ సమావేశానికి మూడు పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడారు. వైసీపీ నేతలు చేసే విధ్వంస కుట్రలను సమావేశంలో డిప్యూటీ సీఎం లేవనెత్తారు. మన ప్రభుత్వంపై జగన్ అండ్ కో చేసే కుట్రలపై మూడు పార్టీల సభ్యులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని పవన్ దిశానిర్దేశం చేశారు.సభ్యులు కీలక అంశాలు ప్రస్తావించాలి: మంత్రి పయ్యావుల కేశవ్ఏపీ అసెంబ్లీలో సభ్యులు ఎంతసేపు మాట్లాడామనే దానికంటే గురించి ఏం మాట్లాడమనేది ముఖ్యమని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు పలువురు పారిశ్రామికవేత్తలను కలిశారని ప్రస్తావించారు. ఆయన కలిసే ప్రతీ సంస్థ గురించి ముందస్తు సమాచారం సేకరించి ముఖ్యమైన అంశాల గురించి మాట్లాడేవారని గుర్తుచేశారు. దావోస్ పర్యటనలో పలువురు పారిశ్రామిక వేత్తలతో జరిగిన భేటీలో ఆ సంస్థకు మన ప్రభుత్వ పరంగా కావాల్సినవి ఏమిటి? మనకు ఉన్న వనరులేమిటనే విషయంపై సూటిగా చెప్పి.. ప్రతి సమావేశాన్ని నిమిషాల వ్యవధిలో చంద్రబాబు ముగించారని ప్రస్తా వించారు. దీంతో తక్కువ సమయంలో ఎక్కు వమంది పారిశ్రామిక వేత్తలను కలిసేందుకు వీలైందని చెప్పుకొచ్చారు. అసెంబ్లీలో సభ్యులు కూ డా ముఖ్యమంత్రి స్ఫూర్తితో.. తక్కువ సమ యంలో కీలక అంశాల గురించి ప్రస్తావించాలని మంత్రి పయ్యావుల కేశవ్ మార్గనిర్దేశం చేశారు.



# ఏపీ అసెంబ్లీలో ఏఐ ఆధారిత అటెండెన్స్.. స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టం

**అమరావతి, ఫిబ్రవరి 11:** ఏపీ అసెంబ్లీలో రేపటి(గురువారం) ఏఐ ఆధారిత అటెండెన్స్ అమల్లోకి రానుందని సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడుస్పష్టం చేశారు. వివిధ పెద్ద కంపెనీల సీఈఓలు కూడా ప్రస్తుతం బయోమెట్రిక్ విధానాన్నే అనుసరిస్తున్నారని ఆయన తెలిపారు. బుధవారం అసెంబ్లీలో మీడియాతో అయ్యన్నపాత్రుడు చిట్‌చాట్ చేశారు. పార్లమెంట్‌లోనూ ఈ విధానాన్ని ప్రవేశపెట్టేందుకు ఆలోచిస్తున్నారని చెప్పుకొచ్చారు. సభ్యులు తమ స్థానాల్లో కూర్చుంటేనే హాజరు నమోదవుతుందని స్పష్టం చేశారు. ఈసారి సాంస్కృతిక కార్యక్రమాలు అమరావతిలోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తామని తెలిపారు.అసెంబ్లీ సభ్యుల కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని స్పీకర్ చెప్పుకొచ్చారు. అమరావతిలో ఎమ్మెల్యే,



ఎమ్మెల్సీ నివాస సముదాయాలకు ఏప్రిల్ నెలాఖరులో గృహప్రవేశాలు చేస్తామన్నారు. ప్రస్తుతం.. ఏర్పాటుచేసే కొత్త అసెంబ్లీ భవన నిర్మాణం ప్లాన్.. దేశంలోనే అత్యుత్తమంగా ఉండనుందని వివరించారు. చుట్టూ నీరు, 250 మీటర్ల ఎత్తులో కొత్త అసెంబ్లీ వ్యూ అత్యద్భుతంగా ఉంటుందని తెలిపారు. 2028 డిసెంబర్ అసెంబ్లీ సమావేశాలు.. నూతన భవనంలో జరిగేలా అందుబాటులోకి తెస్తామని నిర్మాణ సంస్థలు చెబుతున్నాయన్నారు. నియోజకవర్గాల పునర్విభజన దృష్టిలో ఉంచుకుని పెరగనున్న అసెంబ్లీ, ఎమ్మెల్సీ స్థానాల దృష్ట్యా 300కు పైగా సీటింగ్ కొత్త సభలో ఉంటుందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు.

# ఏపీ మంత్రులకు బెదిరింపు లేఖలు, జాగ్రత్తగా ఉండాలంటూ హెచ్చరికలు..

**అమరావతి, ఫిబ్రవరి 11:** ఏపీ మంత్రులకు బెదిరింపు లేఖలు కలకలం రేపుతున్నాయి. ఏకంగా నలుగురు మంత్రులకు ఇలా బెదిరింపు లేఖలు వచ్చినట్లు తెలుస్తోంది. మావోయిస్టుల పేరుతో హెచ్చరికలతో ఈ లేఖలు వచ్చాయి. తొలుత కందుల దుర్గేశ్ కు లేఖ రాగా.. తుళ్లూరు పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. అయితే, మరో ముగ్గురు మంత్రులకు ఇదే తరహా లేఖలు రావటం సంచలనంగా మారింది. ఈ లేఖల పైన ఆరా తీస్తున్నారు. ఎవరు రాసారు.. మావోయిస్టుల పేరుతో లేఖలు ఎందుకు వచ్చాయి అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సహా మరో ముగ్గురు మంత్రు లకు కు మావోయిస్టుల పేరుతో లేఖ వచ్చింది. కందుల దుర్గేశ్ కు వచ్చిన లేఖలో ఆయన కుటుంబ సభ్యులకు మావోయిస్టుల చేతిలో ప్రాణహాని తప్పదని బెదిరిస్తూ సచివాలయంలోని మంత్రి పేషీకి లేఖ అందింది. ఈ బెదిరింపు లేఖ విషయంపై మంత్రి వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసరావు మంగళవారం రాత్రి తుళ్లూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. లేఖ ఎవరు రాశారు అనే దానిపై తుళ్లూరు పోలీసులు విచారణ చేపట్టారు.ఏకంగా సచివాలయంలో ఉన్న మంత్రి పేషీకి ఈ లేఖ రావడం కలకలం సృష్టించింది. దుర్గేశ్ తో పాటుగా మరో ముగ్గురు మంత్రులు అనగాని సత్య ప్రసాద్, కొల్లు రవీంద్ర, సత్యకుమార్ పేషీలకు ఇదే రకమైన లేఖలు వచ్చినట్లు తెలుస్తోంది. ఆ నాలుగు లేఖల్లో ఒకే రకమైన హెచ్చరిక... ఫోన్ నెంబర్ సైతం పేర్కొన్నట్లు సమాచారం. ఇప్పుడు ఈ లేఖల పైన విచారణ మొదలైంది.ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న వేళ మంత్రులకు బెదిరింపు లేఖల అంశం కలకలం గా మారుతోంది. దీని పైన స్పందించిన కందుల దుర్గేశ్ ఇలాంటి లేఖలతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారని చెప్పా రు. ఉద్దేశ పూర్వకంగా రాసి ఉంటారనే అభిప్రాయం వ్యక్తం చేసారు. మావోయిస్టుల లేఖలు ఇలా ఉండవని చెబుతున్నారు.



# గవర్నర్ ప్రసంగం వేళ వైసీపీ నిరసన, నినాదాలు సభలో ఆ వెంటనే..

**అమరావతి, ఫిబ్రవరి 11:** ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. గవర్నర్ ప్రసంగంతో సమావేశాలు మొదలు కాగానే.. వైసీపీ సభ్యులు నిరసనకు దిగారు. మాజీ సీఎం జగన్ తో సహా వైసీపీ సభ్యులు సభకు హాజరయ్యారు. ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే సభ్యుల ఉమ్మడి సమావేశంలో గవర్నర్ ప్రసంగించారు. ఆ సమయంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైసీపీ సభ్యులు నిరసనకు దిగారు. నినాదాలు చేసారు. గవర్నర్ ప్రసంగం అడ్డుకునే ప్రయత్నం చేసారు. ఆ వెంటనే మరో కీలక నిర్ణయం తీసుకున్నారు.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగంతో ప్రారంభం అయ్యాయి. సభకు హాజరైన వైసీపీ సభ్యులు గవర్నర్ ప్రసంగం వేళ నినాదాలతో హోరెత్తించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడాలని నినాదాలు చేసారు. ప్రభుత్వ వ్యతిరేక స్లోగన్స్ ఇచ్చారు. ప్రతిపక్ష హోదా ఇవ్వాలని డిమాండ్ చేసారు. 2024 లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తీసుకొచ్చిన మార్పులు... పథకాల అమలు గురించి గవర్నర్ తన ప్రసంగంలో వివరించారు. ఆ సమయంలో వైసీపీ సభ్యులు పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. ప్రభుత్వం సాధించిన విజయాలను గవర్నర్ తన ప్రసంగంలో ప్రస్తావించారు. అన్ని రంగాల్లో అద్భుత పాలన సాగిస్తుందని చెప్పుకొచ్చారు. ఆ సమయంలో స్పీకర్ పోడియం చుట్టుముట్టిన వైసీపీ సభ్యులు నినాదాలు చేస్తూ... నిరసనకు దిగారు. గవర్నర్ తన ప్రసంగాన్ని కొనసాగించారు.ఆ తరువాత గవర్నర్ ప్రసంగం కొనసాగుతున్న



సమయంలోనే వైసీపీ సభ్యులు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేసారు. ప్రభుత్వం సాధించిన పురోగతిని గవర్నర్ తన ప్రసంగంలో వివరిస్తున్నారు. పార్టీ ఎమ్మెల్సీలు.. ఎమ్మెల్యేలతో జగన్ సమావేశమయ్యారు. సమావేశాల వేళ ఎలా వ్యవహరించాలనే అంశం పైన చర్చించనున్నారు. సభకు వెళ్లే ఎమ్మెల్యేలు వెళ్లవచ్చని జగన్ సూచించినట్లు సమాచారం. అదే విధంగా మండలిలో మాత్రం పార్టీ ఎమ్మెల్సీలు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ, పార్టీ నేతల ఇళ్ల పై దాడులు, ఆర్థిక పరిస్థితి పైన ప్రభుత్వాన్ని నిలదీయాలని నిర్దేశించారు.కాగా.. గవర్నర్ ప్రసంగం అయిన తరువాత బీఏసీ సమావేశం కానుంది. ఎన్ని రోజులు సభ నిర్వహించాలి .. అజెండా ఖరారు చేయనుంది.

# లోక్‌సభ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం.. మార్చి 9వ తేదీన చర్చ..

**న్యూఢిల్లీ:**లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అవిశ్వాస తీర్మానంపై మార్చి 9వ తేదీన చర్చ జరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. స్పీకర్‌ను తొలగించే తీర్మానంపై చర్చ బడ్జెట్ సమావేశాల రెండో భాగం మొదటి రోజు అయిన మార్చి 9న జరిగే అవకాశముందని లోక్‌సభ వర్గాలు తెలిపాయి. కాగా, విపక్షాల నోటీసు నేపథ్యంలో తనపై అవిశ్వాస తీర్మానానికి సంబంధించిన చర్చ పూర్తయ్యేంత వరకూ సభకు దూరంగా ఉండాలని స్పీకర్ ఓం బిర్లా నిర్ణయం తీసుకున్నారు రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో రాహుల్ గాంధీకి స్పీకర్ ఓం బిర్లా అవకాశం ఇవ్వలేదని, నిలదీసిన 8 మంది ఎంపీలను సస్పెండ్ చేశారని విపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. అధికార పార్టీకి అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్న స్పీకర్‌ను తొలగించాలని అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు లోక్‌సభ సెక్రటరీకి మంగళవారం



జనరల్‌కు విపక్షాలు అవిశ్వాస తీర్మానం నోటీసు అందజేశాయి. కాంగ్రెస్ నోటీసులు అందజేసింది. దీంతో తనపై వచ్చిన అవిశ్వాస తీర్మాన నోటీసును కొట్టివేసే వరకు సభా కార్యకలాపాలకు హాజరు కాకూడదని ఓం బిర్లా నిర్ణయించుకున్నారు. నోటీసును పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సభా ప్రధాన కార్యదర్శిని కూడా ఆయన ఆదేశించారని లోక్‌సభ వర్గాలు తెలిపాయి కాగా, విపక్షానికి చెందిన మహిళా ఎంపీలు దాడికి ప్రయత్నిస్తారనే సమాచారంతో ప్రధాని ప్రసంగం లేదని సభాపతి స్థానం నుంచి ఓం బిర్లా ప్రకటించడం మహిళా ఎంపీలపై తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసిన బీజేపీ ఎంపీపై స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఈ క్రమంలో 118 మంది సభ్యుల సంతకాలతో మంగళవారం ఉదయం లోక్‌సభ సెక్రటరీ

# నేను డబ్బా మంత్రిని: కేంద్ర మంత్రి సంచలన వ్యాఖ్యలు

**మధ్యప్రదేశ్ :**కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తన పనితీరుతోనే కాకుండా తన విలక్షణమైన ప్రసంగాలతో కూడా దేశవ్యాప్తంగా గుర్తింపు పొం దారు. తాజాగా మధ్యప్రదేశ్‌లోని అశోక్ నగర్ జిల్లా చందేరీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన చేసిన కామెంట్స్ ప్రేక్షకులను ఆలోచిం పజేయడమే కాకుండా కడుపుబ్బ నవ్వించాయి. ముఖ్యంగా మొబైల్ వాడకం వల్ల పెరుగుతున్న దూరాల గురించి మాట్లాడుతూ ఆయన తనను తాను డబ్బా మంత్రి అని పిలుచుకోవడం హాట్ టాపిక్ అయ్యింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మం త్రి జ్యోతిరాదిత్య సింధియా ప్రసంగిస్తూ.. నేటి కాలంలో మొబైల్ ఫోన్లు అతిగా వాడకం వల్ల మనుషుల మధ్య సంబంధాలు ఎలా దెబ్బతింటున్నాయో వివరించారు. “నేను ఎక్కడ చూసినా వేదిక మీద ఉన్నవారు, కింద కూర్చున్న వారు, కారులో, విమానంలో.. ఇలా ఎక్కడ ఐదుగురు కూర్చున్నా ఒకరితో ఒకరు మాట్లాడుకోవడం లేదు. అందరూ తమ తమ డబ్బా(మొబైల్)లలో బందీలైపోయారు. ఎవరి డబ్బాలో వారు



మస్తుగా ఉంటున్నారు.” అని వ్యాఖ్యానించారు. భార్యాభర్తల మధ్య పెరిగిన దూరంబంధాల గురించి ఆయన మరింత లోతుగా మాట్లాడుతూ.. “చివరికి భార్యాభర్తలు కూడా ఒకరితో ఒకరు మాట్లాడుకోవడం లేదు. భర్త తన డబ్బాలో, భార్య తన డబ్బాలో మునిగిపోతున్నారు. ఇలాగైతే ఇక రిలేషన్స్ ఎలా ఏర్పడతాయి” అని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే ఆయన నవ్వుతూ.. “నేను డబ్బా మంత్రిని(టెలికాం మంత్రిని). ఆ డబ్బాలను ఎంత ఎక్కువగా వాడితే నాకు అంత మంచిది. కానీ మానవ సంబంధాల దృష్ట్యా ఇది ఆందోళనకరం” అని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా చమత్కరించారు. జ్యోతిరాదిత్య సింధియా విన్నపంప్రస్తుతం మోదీ క్యాబినెట్‌లో టెలికాం మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న జ్యోతిరాదిత్య సింధియా, దేశంలో 5జీ నెట్‌వర్క్ విస్తరణకు, అనేక నూతన ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. అయితే సాంకేతికత ఎంత పెరిగినా.. కనీసం భోజనం చేసేటప్పుడైనా కుటుంబ సభ్యులందరూ మొబైళ్లను పక్కన పెట్టి ఒకరితో ఒకరు మాట్లాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జీవితంలో అన్నిటికంటే పెద్ద ఆస్తి ‘బంధాలే’ అని ఆయన గుర్తు చేశారు. మంత్రి హోదాలో ఉండి కూడా తన శాఖను ‘డబ్బా’ అని సంబోధిస్తూ, అందులోని ప్రతికూలతలను ధైర్యంగా చెప్పిన సింధియా శైలిని నెటిజన్లు మెచ్చుకుంటున్నారు.

# అదానీ పరువు నష్టం కేసు.. జర్నలిస్టుకు జైలు శిక్ష

**హైదరాబాద్ :**అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ దాఖలు చేసిన క్రిమినల్ పరువు నష్టం కేసులో జర్నలిస్ట్ రవి నాయర్‌ను గాంధీనగర్‌లోని మాన్సా మేజిస్ట్రేట్ కోర్టు దోషిగా నిర్ధారించింది. ఈ కేసులో రవి నాయర్‌కు ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు జరిమానా విధించింది. అదానీ గ్రూప్ ప్రధాన సంస్థ అయిన అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్.. రవి నాయర్ తప్పుడు, పరువు నష్టం కలిగించే ట్వీట్లను పోస్ట్ చేసి కంపెనీ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నించారని ఆరోపించింది. ఈ ఫిర్యాదు ఆధారంగానే కేసు నమోదు కాగా, న్యాయస్థానం పూర్తి విచారణ చేపట్టింది. రవి నాయర్ పోస్టులు కేవలం అభిప్రాయ స్వేచ్ఛకు మించి, ప్రజలు, పెట్టుబడిదారులలో కంపెనీ విశ్వసనీయతను దెబ్బతీసే ఉద్దేశంతో ఉన్నాయని అదానీ ఎంటర్‌ప్రైజెస్



లిమిటెడ్ వాదించింది. విచారణ అనంతరం కోర్టు, అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ తన కేసును నిరూపించిందని నిర్ధారిస్తూ, రవి నాయర్‌ను క్రిమినల్ పరువు నష్టం నిబంధనల కింద దోషిగా తేల్చింది. తీర్పులో భాగంగా, నాయర్‌కు ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు ఆర్థిక జరిమానా వేశారు. జరిమానా మొత్తం వివరాలు అధికారికంగా వెల్లడి కానప్పటికీ, జైలు శిక్షతో పాటు నగదు జరిమానా తప్పనిసరిగా విధించినట్లు పలు నివేదికలు పేర్కొంటున్నాయి. కార్పొరేట్, విధానపరమైన అంశాలపై తన విశ్లేషణలకు సుపరిచితుడైన స్వతంత్ర జర్నలిస్ట్ రవి నాయర్, ఈ తీర్పుపై వెంటనే స్పందిం చలేకపోయారు. భారతదేశంలో మీడియా వ్యక్తులు, కార్పొరేట్ సంస్థల మధ్య హై-ప్రొఫైల్ పరువు నష్టం కేసుల పట్ల పెరుగుతున్న న్యాయ, ప్రజా పరిశీలనల మధ్య ఈ శిక్ష ప్రాముఖ్యత సంతరించుకుంది.

# ఎస్సీ-ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమీ లేయర్ : కేంద్రానికి సుప్రీంకోర్టు ‘డెడ్ లైన్’



**న్యూఢిల్లీ:**దేశంలో ఎస్సీ-ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ, ఆ వర్గాల్లోని ఆర్థికంగా స్థిరపిన వారిని(క్రీమీ లేయర్) రిజర్వేషన్ల నుంచి మినహా యించడంపై సుప్రీంకోర్టు మరోసారి క్రియాశీలక పాత్ర పోషిస్తోంది. ఎస్సీ-ఎస్టీ రిజర్వేషన్ల ప్రయోజనాలు నిజమైన లబ్ధిదారు లకు అందేలా చూడాలని.. క్రీమీ లేయర్‌ను మినహాయించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై స్పందించిన ధర్మాసనం.. దీనిపై తమ నివేదిక సమర్పించాలని కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. రాజ్యాంగ ధర్మాసన తీర్పుపై ఆరాజస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చీ, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ కేసును విచారించింది. 2024లో ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ-ఎస్టీ రిజర్వేషన్లను ఉప-వర్గాలుగా విభజించేందుకు (కోటాలో కోటా) అనుమతినిస్తూ చారిత్రాత్మక తీర్పునిచ్చింది. ఆ తీర్పు వెలువడిన తర్వాత కేంద్ర సర్కారు క్రీమీ లేయర్ అమలుపై లేదా వర్గీకరణపై తీసుకున్న చర్యలు ఏమిటని సుప్రీంకోర్టు మంగళవారం ప్రశ్నించింది. పిటిషనర్ల వాదనలు.. డిమాండ్లుఓపీ శుక్లా, ‘సమతా ఆందోళన్ సమితి’ ఈ పిటిషన్లను దాఖలు చేశాయి. రిజర్వేషన్ల ఫలాలు కేవలం ఒకే వర్గానికి లేదా ఆ వర్గాల్లోని సంపన్నులకే పరిమితం కాకుండా.. అత్యంత వెనుకబడిన ఉప-కులాలకు చేరాలని వారు వాదించారు. ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సర్వీసుల్లో వివిధ ఉప-కులాల ప్రాతినిధ్యంపై స్పష్టమైన డేటాను సేకరించాలని.. అలాగే క్రీమీ లేయర్‌ను గుర్తించేందుకు అవసరమైన ప్రమాణాలను నిర్ణయించాలని పిటిషనర్లు కోర్టును కోరారు. వర్గీకరణపై స్పష్టమైన నిబంధనలుఆగస్టు 2024 నాటి తీర్పులో సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాలకు ఎస్సీ-ఎస్టీలను వర్గీకరించే అధికారం ఇచ్చింది. అయితే ఈ ప్రక్రియ ఏకపక్షంగా ఉండకూడదని, రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా శాస్త్రీయ ఆధారం, తగిన డేటా ఆధారంగానే వర్గీకరణ జరగాలని స్పష్టం చేసింది. అంతేకాకుండా ఓబీసీ తరహాలోనే ఎస్సీ-ఎస్టీ రిజర్వేషన్లలో కూడా క్రీమీ లేయర్ అమలును పరిశీలించాల్సిన అవసరం ఉందని అప్పట్లోనే అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. కేంద్రం ఇచ్చే వివరణపై ఉత్కంఠప్రస్తుతానికి కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై తన వివరణ ఇవ్వాలని ఆదేశించిన సుప్రీంకోర్టు.. తదుపరి విచారణను కొద్ది రోజులు వాయిదా వేసింది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సమాధానం, గణాంకాల ఆధారంగానే ఎస్సీ-ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమీ లేయర్ అమలుపై ఒక తుది నిర్ణయం వచ్చే అవకాశం ఉంది.

## డబ్బా ఇంజిన్: ఆ ఒక్క మాటతో..



**తమిళనాడు :**త్వరలో అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొనబోతోంది తమిళనాడు. ఈ నేపథ్యంలో ఇప్పటి నుంచే రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఈసారి ఎన్నికల బరిలో తమిళగ వెట్రి కజగం అధినేత విజయ్ అడుగు పెడుతున్నందున అందరి దృష్టి ఆయనపైనే ఉంది. విజయ్ రాకతో త్రిముఖ పోటీ నెలకొంది. అధికారాన్ని నిలబెట్టుకోవడానికి డీఎంకే.. ఈ పార్టీని గద్దె దింపడానికి ఏఐఏడీఎంకే ఇప్పటికే హోరాహోరి పోరు సాగిస్తోన్నాయి. ఈ పరిణామాల మధ్య చెన్నైలో ఇండియా టుడే నిర్వహించిన తమిళ నాడు రౌండ్‌టేబుల్ సమావేశంలో ముఖ్య మంత్రి ఎంకే స్టాలిన్ పాల్గొన్నారు. పలు అం శాలపై మాట్లాడారు. డీఎంకే సవాళ్లు, రాహుల్ గాంధీతో సత్సంబంధాలు, కాంగ్రెస్‌తో పొత్తు/ సీట్ల పంపకాల గురించి ప్రస్తావించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ సంకీర్ణ కూటమిపై ఘాటు విమర్శలు గుప్పించారు. డీఎంకే సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు కొనసాగుతుందని తేల్చి చెప్పారు. విభేదాల వార్తలను ఖండించారు. రాహుల్ గాంధీతో తనకు సోదర అనుబంధం ఉందని స్టాలిన్ పేర్కొన్నారు. తన సొంత తమ్ముడిగా భావిస్తానని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సారి అధికారంలోకి వస్తే కాంగ్రెస్‌కు కేటాయించాల్సిన మంత్రి పదవులపై స్పష్టత ఇవ్వలేదు గానీ.. 2021 కంటే కూడా మరింత పురోగతి సాధిస్తామని తేల్చి చెప్పారు. తమిళనాడులో డీఎంకే-కాంగ్రెస్ కూటమి బలంగా ఉందని, తాము కలిసే ఈ ఎన్నికలలో పోటీ చేస్తామనీ స్పష్టం చేశారు. ప్రభుత్వంలో అధికార పంపకం ప్రశ్న ప్రస్తుతానికి తలెత్తదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్టాలిన్ ఎన్డీఏను తీవ్రంగా విమర్శించారు. బీజేపీది “డబుల్ ఇంజిన్” కాదని, “డబ్బా ఇంజిన్” అని ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికలు “ఆర్యులు-ద్రవిడుల మధ్య యుద్ధం”గా అభివర్ణించారు. తప్పుడు సమాచారం, ద్వేషం, మత ఉద్రిక్తతలను బీజేపీ వ్యాపింపజేస్తోందని ఆరోపించారు. మైనారిటీలతో విభేదాలను పెంచడానికి ఎన్డీఏ ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు. తమిళనాడులో మత రాజకీయాలకు స్థానం లేదని స్పష్టం చేశారు. 2021 ఎన్నికల్లో డీఎంకే 133 స్థానాలు గెలుచుకుంది. సొంతంగా అధికారం చేపట్టింది. కాంగ్రెస్ 18 సీట్లు గెలుచుకున్నా కూడా.. మంత్రి పదవులు దక్కలేదు. కాంగ్రెస్‌కు బెర్తులను కేటాయించడానికి పెద్దగా ఇష్టపడలేదు స్టాలిన్. ఇది ఈ రెండు పార్టీల మధ్య విభేదాలకు దారి తీసింది. కాంగ్రెస్ ఈసారి గట్టిగా బేరం ఆడుతోంది. రాష్ట్రంలో డీఎంకే తమను అణచివేస్తోందని ఆరోపిస్తోంది.

## రేపు భారత్ బంద్: నిలిచిపోనున్న రవాణా విద్యా సంస్థలు, బ్యాంకులు



**హైదరాబాద్ :**భారత్ బంద్ కు పలు సంఘాలు నిర్ణయి ంచాయి. రేపు (గురువారం) భారత్ బంద్ నిర్వహించాలని కార్మిక, రైతు సంఘాలు పిలుపునిచ్చాయి. రవాణా వ్యవస్థ నిలిచిపోనుంది. ఆటో డ్రైవర్ల సంఘాలు బంద్ కు మద్దతు ప్రకటించాయి. అమెరికాతో వాణిజ్య ఒప్పందం.. లేబర్ యాక్టులకు నిరసనగా దేశ వ్యాప్తంగా బంద్ కు నిర్ణయం తీసుకున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని కార్మిక - రైతు సంఘాలు ఈ బంద్ కు మద్దతు ప్రకటించాయి. బ్యాంకుల పైన ప్రభావం పడే అవకాశం ఉంది. విద్యా సంస్థల పైనా బంద్ ఎఫెక్ట్ పడే అవకాశం కనిపిస్తోంది. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని నిరసిస్తూ ఈ నెల 12న భారత్ బంద్ నిర్వహించాలని రైతు సంఘం సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) పిలుపునిచ్చింది. ఆ సంఘం కన్వీనర్ హన్నన్ మొల్లా మీడియాతో మాట్లాడుతూ రెండు దేశాల వాణిజ్య ఒప్పందం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇది భారత రైతులపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. అమెరికా నేర్పరితనానికి భారత ప్రభుత్వం లొంగిపో యిందని ఆయన ఆరోపించారు. ఈ నెల 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తెలుగు రాష్ట్రాల్లోని వామపక పార్టీల నేతలు పిలుపునిచ్చాయి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తుందని, నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు 3 లేబర్కోడ్లను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ - చట్టం- 2025, వీబీజి రామ్ జీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ ఐసీలో 100శాతం విదేశీ పెట్టు బడులకు అనుమతించడం వంటి ప్రజావ్యతిరేక విధానాలను ఉపసం హరించుకోవాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాలు ఈ బంద్ కు పిలుపునిచ్చాయి. నిలిచిపోనున్న రవాణా వ్యవస్థతెలుగు రాష్ట్రాల్లో వామపక్ష పార్టీలు.. కార్మిక, విద్యార్థి అనుబంధం సం ఘాలు బంద్ కు మద్దతు ప్రకటించాయి. ఇదే సమయంలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని తెలంగాణ ఆటో, ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వెంకటేశం ఆరోపించారు. కార్మికుల నడ్డివిరిచే దుర్మార్గమైన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు పిలుపు నిచ్చారు.

## వందే మాతరం గీతంపై కేంద్రం సంచలనం.. ఇకపై ఇదే

**హైదరాబాద్ :**నరనరాల్లో దేశభక్తిని ఉప్పొంగింపజేసే వందే మాతరం గీతంపై కొత్త మార్గదర్శకాలు జారీ అయ్యాయి. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వీటిని విడుదల చేసింది. సరైన మర్యాదను పాటిస్తూ గౌరవం ఇచ్చేలా మార్గదర్శకాలు ఉన్నాయి. ఈ గీతానికి సంబంధించిన అధికారిక వర్షన్ ఆలపించేటప్పుడు గానీ, వినిపించేటప్పుడు గానీ ఇకపై లేచి నిల్చోవడం తప్ప నిసరి. శ్రోతలు అటెన్షన్‌లో లేచి నిల్చోవాలి. సామూహిక గీతాలాపనతో పాటు దీని పఠనం తప్పకుండా ఉండాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తాజాగా ఆదేశించింది. సినిమా హాళ్లలో న్యూస్‌రీల్స్ లేదా డాక్యుమెంటరీల సమయంలో ఇది ప్లే అయితే నిలబడాల్సిన అవసరం లేదు. అలాగే వందే మాతరంతో పాటు జనగణమన అధినాయక జయహే.. జాతీయ గీతం రెండింటినీ పాడాల్సి వచ్చిన సందర్భంలో అను సరించాల్సిన విధి విధా నాలు కూడా ఇందులో ఉన్నాయి. జనగణమన కంటే వందేమాతరాన్ని ముందుగా ఆలపించడం తప్పనిసరి అని ఈ




మార్గదర్శకాలు స్పష్టం చేశాయి. 1937లో తొలగించిన నాలుగు చరణాలతో సహా వందేమాతరం ఆరు చరణా లనూ కూడా పూర్తిగా ఆలపించాల్సి ఉంటుంది ఇకపై. అత్యున్నత పౌర పురస్కారాలైన పద్మ అవార్డుల ప్రదానోత్సవం వేడుకలతో పాటు రాజ్యాంగాధిపతి అయిన రాష్ట్రపతి హాజరయ్యే అన్ని కార్యక్రమాలలోనూ వందేమాతరం గీతా న్ని పూర్తిగా వినిపించాల్సి ఉంటుంది. రాష్ట్ర పతి రాక, నిష్క్రమణ వేళలు పాఠశాలల్లో విద్యా ర్థు లలో జాతీయ గేయం, వందేమాతరం గీతం, జెండా ఎ ట్ల గౌరవం పెంపొందించే ఏర్పాట్లు చేయాలనిమార్గదర్శకాల్లో

# చిన్నారులకు ఏది ఇష్టం... ఏది కష్టం...?

నెలల వయసు నుంచి స్కూల్ వయస్సు వరకు పిల్లలకు పోషకాహారం చాలా అవసరం. కొన్ని రకాల పదార్థాలంటేనే చిన్నారులకు మక్కువ. కొన్ని అంటే మొహం తిప్పుకుంటారు. ఇక్కడ ఏదన్నది కాదు ముఖ్యం వారికి అందాల్సిన పోషకాలు అందుతున్నాయా? లేదా? అన్నది తల్లిదండ్రులు చూసుకోవాల్సిన అంశం. ఈ నేపథ్యంలో ఏ వయసులో ఏ ఆహారం అందించొచ్చన్నది, పోషకాహార, వైద్య నిపుణుల సూచనలు ఎలా ఉన్నాయన్నది తెలుసుకుందాం.



### పసిపిల్లలు
వీరికి ఈ వయసులో తల్లిపాలు లేదంటే ఫార్ములా మిల్క్ లేదంటే రెండూ కలిపి ఇవ్వొచ్చు. దాదాపుగా అన్ని పోషకాలు తల్లి పాల నుంచి అందుతాయి. కానీ, విటమిన్ డి తగినంత అందదు. అందుకే వీరిని ప్రతీ రోజూ సూర్యోదయం సమయంలో కొంత సమయం పాటు ఎండలో ఉంచితే విటమిన్ డి అందు తుంది. లేదంటే విటమిన్ డి చుక్కల మందు రూపంలో అందించాలి. అలానే ఐరన్ కూడా వీరికి తగినంత అందదు. అందుకే వైద్యులు ఐరన్, జింక్, విటమిన్స్ కూడిన డ్రాప్స్ ను సూచిస్తుంటారు. పిల్లలకు పాలిచ్చే తల్లులు పూర్తి పోషకాహారాన్ని తీసుకోవడంపై శ్రద్ధ పెట్టాలి. ఎందుకంటే వారి నుంచే పిల్లలకు పోషకాలు అందాలి కనుక. తగిన పోషకాహారం తీసుకోవడం వల్ల బ్రెస్ట్ మిల్క్ తగినంత ఉత్పత్తి ఉంటుందని ఎన్నో పరిశోధనలు చెబుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల మేరకు శిశువులకు ఆరు నెలల వరకు తల్లిపాలు మినహా మరేమీ ఇవ్వకూడదు. పిల్లలకు రెండో ఏడాది ముగిసే వరకు బ్రెస్ట్ ఫీడింగ్ ను కొనసాగించాలి. ఆరు నెలల వయసులో శిశువులు ఘన ఆహారాన్ని తీసుకునేందుకు సిద్ధంగా ఉంటారు. కనుక వారికి రైస్, ఉడికించిన పండ్లు, కూరగాయలు ఇవ్వాలి. ఏడాది వయసుకు వచ్చిన తర్వాత సాధారణంగా ఇంట్లో తినే ఆహార పదార్థాలను ఒక్కొక్కటి యాడ్ చేయాలి. పిల్లలకు ఈ వయసు నుంచే రుచి తెలుస్తుంది. మంచి ఆహార అలవాట్లకు పునాది పడేది ఇప్పుడే. కొన్నింటి విషయంలో మొహం తిప్పుకుంటుంటే వాటిని పక్కన పెట్టేయకండి. అలా చేస్తే అది జీవితాంతం నిషేధ పదార్థంగా ఉండపోవచ్చు. ఒకవేళ ఏదైనా ఆహార పదార్థం సరిపడడం లేదని భావిస్తే పిల్లల వైద్య నిపుణు లకు తెలియజేస్తే వారు తగిన సూచనలు చేస్తారు.

### ఎంత మేర?
పిల్లలు ఆకలి ఉన్నంత మేర తింటారు. కొంత తిన్న తర్వాత వద్దు అని ముఖం తిప్పుకుంటున్నారంటే వారి కడుపునిండినట్టుగానే అర్థం చేసుకోవాలి. పిల్లలు పెరిగేకొద్దీ వారిలో ఆకలి కూడా అలానే పెరగడం సహజంగానే జరుగుతుంది. ఒకవేళ పిల్లలు సరిగా ఆహారం తినడం లేదని మీరు గమనిస్తే ఆ విషయాన్ని పోషకాహార నిపుణుల దృష్టికి తీసుకెళ్లాలి. అలాగే, బరువు తగ్గుతూ ఉన్నా ఉపేక్షించ కుండా వైద్య నిపుణుల సలహా తీసుకోవడం తప్పనిసరి.

### అన్ని రుచులు
కొత్త ఆహార పదార్థాలను రుచి చూసేలా చిన్నారులను ప్రోత్సహించాలి. పండ్లు, ఆకు కూరలు, గుడ్లు, కూరగాయలు, యోగర్ట్ లేదా పెరుగు ఇవి చాలా కీలకం. వీటిని పిల్లలు అవాయిడ్ చేయకుండా చూసుకుంటే చాలు. ఏడాది వయసు నుంచి పిల్లలు తోటి కుటుంబ సభ్యులు తినే వాటినే అనుసరిస్తుంటారు. కనుక కుటుంబ సభ్యుల ఆహార అలవాట్లు వారిపై ప్రభావం చూపిస్తాయి. శిశువుల ఆహారం విషయంలో జాతీయ శిశు సంక్షేమ శాఖ మార్గదర్శకాల కోసం ఈ లింక్ ను సందర్శించొచ్చు.

### ఏడాది తర్వాత...
ఎదిగే వయసు కనుక పాలు సరిపడా ఉండేలా చూసుకోవాలి. తల్లిపాలే సరిపోవు కనుక విడిగా పాలు కూడా ఇవ్వాల్సి ఉంటుంది. ఎముకలు, దంతాలకు క్యాల్షియం చాలా అవసరం. శరీర నిర్మాణంలో కండరాలతోపాటు ఎముకలకూ అంతే ప్రాధాన్యం ఉంటుంది. ఒకవేళ పాలతో అలర్జీ ఉండి, పిల్లలు తీసుకోకపోతే సోయా మిల్క్, క్యాల్షియంతో కూడిన పండ్ల రసం, రైస్, ఓట్ మీల్ ఇవ్వాలి. ఈ వయసులో వైద్యులు క్యాల్షియం సప్లిమెంట్లను కూడా సూచించొచ్చు. అలాగే, పీచు పదార్థం చాలా అవసరం. ఇచ్చే ఆహారంలో ఇది తగినంత ఉండాలి.

### తక్కువ ఫ్యాట్
పిల్లలకు ఫ్యాట్ అవసరమే కానీ పరిమితి దాటకూడదు. అందుకే తక్కువ ఫ్యాట్ ఉన్న ఆహారం ఇస్తే సరిపోతుంది. అలాగే, తక్కువ శాచురేటెడ్ ఫ్యాట్,ట్రాన్స్ ఫ్యాట్ ఉండేలా శ్రద్ధ వహించాలి.

### ఐదేళ్ల తర్వాత శారీరక వృద్ధి
పిల్లలకు ఐదేళ్ల వయసు నాటికి వారిలో మెదడు పూర్తిగా అభివృద్ధి చెందుతుంది. ఐదో ఏట నుంచి వారిలో అసలైన శారీరక వృద్ధి మొదలవుతుంది. ఇందుకోసం వారిలో తగినంత రక్త సరఫరా జరిగేందుకు వీలుగా ఐరన్ సప్లిమెంట్లను ఇవ్వాలి. కానీ, తల్లిదండ్రులు నేడు సహజ ఆహారానికి బదులు ప్రాసెస్డ్ ఆహార పదార్థాలైన బిస్కట్లు, శాండ్ విచ్ లు, నూడుల్స్ (ఇవన్నీ ప్రాసెస్ చేసినవి, వేయించినవి), కాండీలు, చాక్లెట్లు ఇవ్వడం జరుగుతోంది. వీటి వల్ల ట్రాన్స్ ఫ్యాట్ పిల్లలకు ఎక్కువ అందుతుంది. ఫలితంగా వారి శారీరక వృద్ధికి తీవ్ర హాని కలుగుతోందని ప్రముఖపోషకాహార నిపుణులు డాక్టర్ సువర్ణ పాఠక్ తెలిపారు. అలాగే, పిల్లలకు సరైన విటమిన్స్, ముఖ్యమైన పోషకాలు అందవు. ఇది కూడా వారిలో గ్యాస్ట్రో ఇంటెస్టినల్, పేగు సంబంధిత సమస్యలకు దారి తీస్తుంది. సాధారణంగా పిల్లల్లో విటమిన్ డి3 (ఎముకలకు),బి3(నరాలకు),బి12 (కండరాలకు),ఐరన్(రక్తానికి)చాలా అవసరం. పిల్లలు ఎదిగే క్రమంలో వారికి విటమిన్లు, మినరల్స్ తో కూడిన ఆహారం అందించే శ్రద్ధ తీసుకోవాలి. కనీస పోషకాలైన క్యాల్షియం, ప్రొటీన్స్, ఐరన్, విటమిన్స్ తో కూడిన సమతులాహారాన్ని అందించాలని డాక్టర్ సువర్ణ పాఠక్ సూచన.

### హెల్తీ బ్రేక్ ఫాస్ట్
నేటి కాలం పిల్లలకు స్కూల్, క్రీడలు, ట్యూషన్స్, అదనపు ప్రావీణ్యాల్లో శిక్షణ వంటి వాటితో వారిలో ఉన్న శక్తి అంతా ఆవిరైపోతోంది. అందుకే ఈ అంశాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని పోషకాహార నిపుణులు డాక్టర్ గీతా ధర్మట్టి పలు రకాల ఆహార మెనూలను తెలియజేస్తున్నారు. 1.బ్రెడ్ స్లయిస్, దోశ, అటుకులు, అన్ని రకాల అల్పాహారాలు. 2.పాలు,పాల పదార్థాలు, గుడ్లు, సోయా మిల్క్. గుడ్లు ఏ రూపంలో అయినా తీసుకోవచ్చు. పాలు రోజూ 150 ఎంఎల్.పెరుగు రోజూ 100 గ్రాములు. పనీర్, చీజ్3. పండ్లు, కూరగాయలు. రుతువుల వారీగా అందుబాటులో ఉండే పండ్లు, యాపిల్, బెర్రీస్, క్యారట్, పచ్చి బఠానీలు తీసుకోవాలి.

### అల్పాహారం ఆప్షన్స్
మిల్క్ షేక్, పండ్లు లేదా పాలతో కార్న్ ఫ్లేక్స్ లేదా ఓట్స్ కలిపి తీసుకోవచ్చు. అటుకులను కూరగాయలతో కలిపి తీసుకోవచ్చు. ఆమ్లెట్, చపాతీ కలిపి తీసుకోవచ్చు. ఉడికించిన గుడ్డు తినిపించొచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచన ప్రకారం పిల్లలు రోజులో నాలుగు సార్లు ఫుల్ మీల్స్ తీసుకోవాల్సి ఉంటుంది. ఈ ఆహారం కూడా తాజా పండ్ల రసాలు, ప్రొబయోటిక్ పెరుగు, కూరగాయలు (రసాలు, ఉడకబెట్టిన రూపంలో) కలిపి తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే,చపాతీలు,పరాటాలు కూడా భాగం చేసుకోవాలి. మొలకెత్తిన ధాన్యం, బీన్స్ ను కూడా తీసుకోవడం వల్ల పోషకాహార బలం లభిస్తుంది. వ్యాధి నిరోధక శక్తి మెరుగుపడుతుంది.

### ధాన్యాలు(గ్రెయిన్స్)
ఆహారంలో ధాన్యాలు తప్పనిసరి.వీటిలో పోషకాలు, శక్తి అన్నవి పిల్లల ఎదుగుదలకు ఉపయోగపడతాయి.తృణ ధాన్యాలతోపాటు, బ్రెడ్స్, ఓట్స్, బియ్యం తీసుకోవాలి. శుద్ధి చేసిన ఆహార పదార్థాలు, అధికంగా షుగర్ ఉన్నవి, శాచురేటెడ్ ఫ్యాట్ అధికంగా ఉన్నవి, ఉప్పు, లేదా సోడియం, కేక్స్, బిస్కట్లకు దూరంగా ఉండాలి.

### పండ్లు, కూరగాయలు
వీటితో నీరు, విటమిన్స్, మినరల్స్, పీచు (ఫైబర్) తగినంత లభిస్తాయి. చిన్నారులు ఐదు భాగాల పండ్లు, కూరగాయలను ఒక రోజులో తీసుకోవాలి.

### ఫ్యాట్స్, నూనెలు
చిన్న పిల్లలు, టీనేజీ వయసులో ఉన్నవారికి కొవ్వులు, నూనె పదార్థాలు ఎంతో అవసరం. చిన్నారుల మానసిక వృద్ధికి ఇవి తోడ్పడతాయి. కొవ్వు అన్నది మన శరీరంలో ఇంధనంలా పనిచేస్తుంది. ఫ్యాట్ లో కరిగే విటమిన్ ఎ, డీ, ఈ, కే లను శరీరం గ్రహించేలా చేయగలదు. కొవ్వుతో కూడిన పదార్థాలు అధికంగా తీసుకుంటే బరువు పెరగడం, స్థూలకాయం, గుండె జబ్బులు తదితర ప్రమాదాలుంటాయి. అందుకే వీటిని తగినంత మోతాదులో తీసుకుంటే ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చు. నట్స్, అవొకాడో, కార్న్ ఆయిల్, సోయాబీన్ ఆయిల్, ఆలివ్ ఆయిల్, కనోలా ఆయిల్ ను ఇందుకు ఎంచుకోవచ్చు.

### పాలు, పాల పదార్థాలు
పాలు, పాల పదార్థాలు ఎన్నో పోషకాలకు నెలవు. వీటిలో విటమిన్ ఎ, డి, బి1, బి2, బి12 విటమిన్లు, మినరల్స్,ముఖ్యంగా క్యాల్షియం సమృద్ధిగా లభిస్తాయి. చిన్నారులు, యుక్త వయసులోకి వచ్చిన వారికి పాలు చాలా అవసరం. ఎముకల వృద్ధికి అవసరమైన క్యాల్షియం అందుతుంది.

### మాంసం, బీన్స్
మాంసం,పౌల్ట్రీ,చేపలు,బీన్స్, బఠానీలు, గుడ్లు, విత్తనాలు ఎన్నో పోషకాలకు నెలవు. ఆరోగ్యకరమైన ఆహారంలో వీటికి చోటుండాలి. మన శరీరంలో వివిధ రకాల పనులకు అవసరం. మాంసం కూడా విటమిన్ 12, ఐరన్ నిల్వలకు కేంద్రం. ఐరన్ అధికంగా ఉండడంతో అనీమియా నిరోధించడానికి సహాయపడుతుంది. ఎక్కువ మంది పిల్లల్లో కనిపించేది ఇదే. రక్త హీనత కారణంగా నీరసంగా, పాలిపోయినట్టు కనిపిస్తారు. శాకాహారులైతే మాంసానికి ప్రత్యామ్నాయంగా సోయా,బీన్స్,గుడ్లు, పాలు, జున్ను, పెరుగు,పుట్టగొడుగులు,నట్స్,సీడ్స్ను వాడుకోవచ్చు.

### ఎంత మేర పాలు అవసరం?
2-3 ఏళ్ల మధ్య చిన్నారులకు రెండు కప్పుల పాలు (480 ఎంఎల్) ఇవ్వాలి. 4-8 ఏళ్ల పిల్లలకు రెండున్నర కప్పులు (600 ఎంఎల్) ఇవ్వాలి. 9 ఏళ్లు దాటిన వారికి మూడు కప్పులు (720 ఎంఎల్) ఇవ్వాలని డాక్టర్ దేవయాని బెనర్జీ సూచించారు. కొవ్వు తీసిన పాలు, 1 శాతం ఫ్యాట్ ఉన్న పాలను ఉపయోగించడం మంచిదని ఆమె సూచించారు.

### అనారోగ్యంతో ఉన్నప్పుడు...
అనారోగ్యంతో ఉన్నప్పుడు కడుపు మాడ్చకూడదు. శక్తితో కూడిన ధాన్యాలు, పాలు, ఉడికించిన కూరగాయలు కొంచెం చొప్పున ఎక్కువ సార్లు అందించాలి.పుష్కలంగా నీరు,ద్రవ పదార్థాలు ఇవ్వాలి.డీహైడ్రేషన్ రాకుండా అవసరమైతే ఓరల్ రీహైడ్రేషన్ ద్రావకాన్ని తాగించాలి.

### పోషకాహారంతో కూడిన భోజన నమూనా
ఉదయం నిద్ర నుంచి లేచిన తర్వాత ఒక గ్లాస్ గోరు వెచ్చని, ఫ్యాట్ తక్కువగా ఉన్న పాలు అల్పాహారం కింద కోడిగుడ్డు ఆమ్లెట్, ఉల్లిగడ్డలు, టమాటా, పాల కూర, ముడి ధాన్యాలు, యాపిల్.ఉదయం 11 గంటల సమయంలో ఫ్రూట్ సలాడ్, తక్కువ ఫ్యాట్ ఉన్న యోగర్ట్ మధ్యాహ్నం భోజనం కింద రైస్, పండ్ల రసం. మాంసాహారులైతే లీన్ చికెన్. సాయంత్రం పాలకూర, పుట్టగొడుగుల కట్ లెట్. బాదం గింజలతో తాజా పండ్ల రసం (యాపిల్ లేదా జామ లేదా నిమ్మ) రాత్రి భోజనం కింద మల్టీ గ్రెయిన్ (ఒకటికి మించిన ధాన్యాలతో పట్టించిన పిండి) పుల్కాలు, పప్పు, పనీర్, పుట్టగొడుగులతో కూడిన కూర తీసుకోవాలి. నిద్రకు ముందు గ్లాస్ గోరువెచ్చని పాలు తాగాలి.

### గోధుమలు వద్దు
చిన్నారులకు గోధుమలతో కూడిన ఆహారం ఇవ్వడం సరికాదని డాక్టర్ కాశిష్ ఎ చాబ్రియా అభిప్రాయం. దీనిలో గ్లూటెన్ ఉండడం వల్ల పేగులను జిగటలా మార్చి ఆహారాన్ని సరిగా ముందుకు పోనివ్వదని వివరించారు.చాలా మంది పిల్లలకు గ్లూటెన్ పడదు కనుక, దాన్ని డైట్ నుంచి మినహాయించడం మంచిదంటున్నారు.

### శారీరక కదలికలు
పిల్లలకు రోజువారీ శారీరక శ్రమ అవసరం. బలమైన ఎముకలు, తగినంత కండరాల బలం కోసం శారీరక కదలికలు ఉండేలా చూడాలి. నడక, పరుగు, ఇతర క్రీడలు ఉపయోగపడతాయి. ఈ విషయంలో తల్లిదండ్రులే పిల్లలకు మార్గదర్శకం. కనుక వారు చేయడం ద్వారా పిల్లలను ప్రోత్సహించొచ్చు.

### వేటిలో ఏ పోషకాలు
పిల్లలకు సమతుల పోషకాహారం ఎంతో ప్రాధాన్యమని ఇక్కడ చెప్పుకున్నాం. అవేంటన్న సందేహం రావచ్చు. కనుక పోషకాలు ఏవి, ఎందులోఅవి లభ్యమవుతాయన్నది తెలుసుకోవచ్చు.

### ప్రొటీన్స్
శరీరంలో కణాల నిర్మాణానికి ప్రొటీన్లు అవసరం. ఆహారాన్ని శక్తిగా మార్చేందుకు, ఇన్ఫెక్షన్ పై పోరాడేందుకు, ఆక్సిజన్ ను సరఫరా చేసేందుకు ప్రొటీన్లు అవసరం. మాంసం, పౌల్ట్రీ, చేపలు, గుడ్లు, నట్స్ (బాదం, ఆక్రూట్ తదితర), బీన్స్, పాల ఉత్పత్తుల్లో ప్రొటీన్ పుష్కలంగా ఉంటుంది.

### కార్బోహైడ్రేట్స్
శరీరానికి శక్తినందించే కీలక వనరులు ఇవి. కొవ్వు, ప్రొటీన్లను శరీర కణజాల నిర్మాణానికి ఉపయోగించేందుకు ఇవి అవసరం. చక్కెరలు, గంజి, పీచు పదార్థాలు ఇలా భిన్న ఆహార పదార్థాల్లో కార్బొహైడ్రేట్స్ తగినంత ఉంటాయి. చిన్నారులకు మాత్రం చక్కెరలు కాకుండా, ఇతర రూపాల్లో ఇవి అందేలా శ్రద్ధ తీసుకోవాలి. బ్రెడ్స్, ధాన్యాలు, బియ్యం, ఆలుగడ్డల్లో కార్బొహైడ్రేట్లు పుష్కలం.

### ఫ్యాట్స్
కొవ్వు పదార్థాలు పిల్లలకు అధికంగా ఇవ్వకూడదు. కానీ, తగినంత మోతాదు అవసరమే. కొన్ని రకాల పోషకాలను శరీరం తగిన విధంగా వినియోగించుకునేందుకు ఇవి అవసరమవుతాయి. కొవ్వులు అధికంగా ఉండే వాటిలో హెూల్ మిల్క్ పదార్థాలు, వంట నూనెలు, మాంసం, చేపలు, నట్స్.

### క్యాల్షియం
ఎముకలు, దంతాలకు అవసరమైన మూలకం క్యాల్షియం. నరాలకు, రక్తం గడ్డ కట్టేందుకూ, కండరాలకు, గుండె పనితీరుకూ క్యాల్షియం అవసరమవుతుంది. పాలు, పెరుగు, ఐస్ క్రీమ్, గుడ్డు పచ్చసొన, క్యాబేజీ, పాలకూర తదితర పదార్థాల్లో క్యాల్షియం తగినంత లభిస్తుంది.

# 12 జ్యోతిర్లింగాలు ఎక్కడున్నాయో తెలుసా..? వాటి ప్రత్యేకత ఏంటి..?



శివరాత్రి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో శివుని పూజలో పాల్గొంటారు. ఉపవాసం చేసి, రాత్రి జాగరణ చేస్తారు. ఈ సందర్భంలో 12 జ్యోతిర్లింగాల గురించి తెలుసుకోవడం ఎంతో ముఖ్యమైనది. భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఈ జ్యోతిర్లింగాలకు ప్రతి ఒక్కదానికి విశేషమైన ప్రత్యేకత ఉంది. జ్యోతిర్లింగాలు శివుని కాంతి రూపం అని చెబుతారు. ఈ 12 జ్యోతిర్లింగాలపై శివుని ప్రత్యేక ఆశీస్సులు ఉంటాయని అక్కడ పూజలు చేసిన వారికి శివుని కృప లభిస్తుందని భక్తులు నమ్ముతారు.

**సోమనాథ జ్యోతిర్లింగం..** గుజరాత్ లోని సౌరాష్ట్రంలో సోమనాథ జ్యోతిర్లింగం మొదటి జ్యోతిర్లింగంగా గుర్తించబడింది. ఇది శివుని ప్రధాన పూజా స్థలాలలో ఒకటి.

**మల్లికార్జున జ్యోతిర్లింగం..** శ్రీశైలం పర్వతంపై కృష్ణానది ఒడ్డున మల్లికార్జున జ్యోతిర్లింగం ఉంది.ఇది ఆంధ్రప్రదేశ్ లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం.

**మహాకాలేశ్వర జ్యోతిర్లింగం..** ఉజ్జయినిలో ఉన్న మహాకాలేశ్వర జ్యోతిర్లింగం దక్షిణాభిముఖంగా ఉన్న ఏకైక జ్యోతిర్లింగంగా ప్రసిద్ధి పొందింది. ఇది మధ్యప్రదేశ్ లో ఉంది.

**ఓంకారేశ్వర జ్యోతిర్లింగం..** ఓంకారేశ్వర జ్యోతిర్లింగం నర్మదా నది ఒడ్డున ఇండోర్ సమీపంలోని మాల్వా ప్రాంతంలో ఉంది.

**భిమాశంకర జ్యోతిర్లింగం..** మహారాష్ట్రలోని పూణే సమీపంలోని సహ్యాద్రి పర్వత శ్రేణులపై ఉన్న భీమాశంకర జ్యోతిర్లింగం కూడా ప్రధానంగా గుర్తించబడింది.

**కేదారనాథ జ్యోతిర్లింగం..** హిమాలయాల్లో కేదార్ పర్వతంపై ఉన్న కేదారనాథ జ్యోతిర్లింగం ఉత్తరాఖండ్ లో ప్రసిద్ధి చెందింది. ఇది అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రాలలో ఒకటిగా భావిస్తారు.

**కాశీ విశ్వనాథ జ్యోతిర్లింగం..** ఉత్తరప్రదేశ్ లోని వారణాసిలో ఉన్న కాశీ విశ్వనాథ జ్యోతిర్లింగం పవిత్ర కాశీలో ప్రసిద్ధి చెందినది. ఇది శివుని అతి ముఖ్యమైన పూజా స్థలాలలో ఒకటి.

**త్రయంబకేశ్వర జ్యోతిర్లింగం..** మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో గోదావరి నది ఒడ్డున ఉన్న త్రయంబకేశ్వర జ్యోతిర్లింగం ఎంతో విశిష్టమైనది.

**వైద్యనాథ జ్యోతిర్లింగం..** జార?ండ్ లోని దేవఘర్లో ఉన్న వైద్యనాథ జ్యోతిర్లింగం మత విశ్వాసాల ప్రకారం చితాభూమి అని పిలువబడింది. ఇది ప్రధాన జ్యోతిర్లింగాలలో ఒకటి.

**నాగేశ్వర జ్యోతిర్లింగం..** గుజరాత్ లో ద్వారకా పురి సమీపంలో ఉన్న నాగేశ్వర జ్యోతిర్లింగం శివుని ఇష్ట ప్రకారం ప్రసిద్ధి చెందింది.

**రామేశ్వర జ్యోతిర్లింగం..** తమిళనాడులోని రామనాథంలో ఉన్న రామేశ్వర జ్యోతిర్లింగం 11వ జ్యోతిర్లింగంగా గౌరవించబడింది.

**ఘృష్ణేశ్వర జ్యోతిర్లింగం..** మహారాష్ట్రలోని సంభాజీనగర్ లో దౌలతాబాద్ సమీపంలో ఉన్న ఘృష్ణేశ్వర జ్యోతిర్లింగం శివుని 12వ జ్యోతిర్లింగం.

# ఔషధ గుణాల రోజా....ఆరోగ్యానికి రాజా

చూడగానే ఎంతో అందంగా కన్పించే రోజా పూలకు ఎన్నో ఔషధ గుణాలున్నాయి. అవి అందానికే కాదు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు. రోజా రేకులను తినడం వల్ల పలు రకాల ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అవేంటో ఒకసారి చూద్దాం...



**వీర్యవృద్ధి :** రోజా రేకులు మీ శృంగార జీవితానికి చాలా దోహదం చేస్తాయి. శాస్త్రీయ పరిశోధనల ప్రకారం, రోజా రేకులను రోజూ గుప్పెడు తింటూ వస్తే అవి మన శరీరంలోని దోషాలను పోగొడుతాయి. తద్వారా రక్తశుద్ధి జరుగుతుంది. అంతేకాక సహజంగానే వీటికి వీర్యవృద్ధిని కలిగించే గుణముంది.

**మొటిమలు, నల్లమచ్చలు మటుమాయం :** యుక్త వయసులో హార్మోన్ల ప్రభావంతో యువతీ యువకులకు మొహంపై వచ్చే మొటిమలు, తద్వారా ఏర్పడే నల్లమచ్చలను పోగొట్టడంలో రోజా రేకులు సమర్థవంతంగా పనిచేస్తాయి. రేకులను నీటిలో బాగా మరిగించాలి. తర్వాత వాటిని బయటకు తీసి ముద్దగా నూరాలి. దీనికి ముల్తానీ మట్టి కలిపి మిశ్రమంగా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని వారంలో ఒక్కసారి మీ మొహంపై రాసుకుంటే సత్ఫలితం ఉంటుంది. క్రమేపీ నల్లమచ్చలు తగ్గిపోవడం మీరు గుర్తించవచ్చు. అంతేనా...రోజా రేకులు మీ మొహ చర్మాన్ని ఆరోగ్యవంతంగా కూడా ఉంచడంలో ఇవెంతగానో దోహదపడతాయి.

**రోజా రేకుల కషాయం :** రోజా రేకులతో తయారు చేసే కషాయం కూడా ఆరోగ్యానికి మంచిదే. మార్కెట్లలో లభించే ఔషధాల కంటే కూడా ఇది బాగా పనిచేస్తుంది. మీ చర్మానికి మెరుపును అందిస్తుంది. చర్మంపై ప్రధానంగా మొహంపై మొటిమల వల్ల ఏర్పడిన కూపములను ఇది తగ్గిస్తుంది. దీనిని మీరు మీ ఇంట్లోనే స్వయంగా తయారు చేసుకోవచ్చు. మీకు కావాల్సిందల్లా రోజా రేకులు, నీరు మాత్రమే.

**మనసుకు ప్రశాంతత :** రోజా పూల నుండి వచ్చే సువాసనను ఆస్వాదించడం వల్ల మీకు శారీరకంగానే కాక మీ మనసుకు కూడా ప్రశాంతత చేకూరుతుంది. ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికి దోహదపడుతుంది. వేడి నీటిలో రోజా రేకులతో పాటు కొంత బాత్ సాల్ట్ని కలిపాలి. ఈ మిశ్రమాన్ని ఒక పద్ధతి ప్రకారం, మీరు గనుక పీల్చితే తప్పకుండా ఉపశమనం లభించి, చురుగ్గా మారుతారు.

**నాజూకుతనానికి :** రోజా రేకుల్లో ఉండే పదార్థాలు నాజూకుతనానికి బాగా ఉపయోగపడుతాయి. కొద్దిగా మెంతులు, రోజా రేకులు కలిపి చేసుకున్న పేస్టును తినడం లేదా రోజా రేకులతో కాచిన కషాయాన్ని తాగినా మీరు సన్నబడతారు. అంతేకాక రోజా రేకులు జీవక్రియను మెరుగుపరుస్తాయి. తద్వారా మీరు సన్నబడే అవకాశముంటుంది.

# ఓటీపీలు చెప్పకపోయినా.. మీ బ్యాంకు ఖాతా హ్యాక్.. అర్జెంటుగా ఈ టిప్స్ తెలుసుకోకపోతే డేంజర్..

సైబర్ నేరగాళ్లు మీ బ్యాంకు అకౌంట్‌లో డబ్బు కొట్టేయడానికి సరికొత్త మార్గాలు వెతుక్కుంటు న్నారు. ఇప్పుడు వాళ్లకు మీ మనీ కాజేయడానికి మీ మొబైల్‌కు వచ్చే ఓటీపీలు, ఏటీఎం పిన్‌లు కూడా అవసరం లేదు. ఇటీవల కాలంలో ఈ కేటుగాళ్లు మీకు బ్యాంకుల నుంచి వచ్చినట్లుగా నకిలీ మెసేజ్‌లు పంపిస్తున్నారు. మీరు పొరపాటున ఆ లింకులపై క్లిక్ చేశారో అంతే సంగతులు, మీ ఖాతాలోని డబ్బు క్షణాల్లో మాయం అవుతుంది.ఆమెకు మీరు ఒక బహుమతి గెలుచుకున్నారని మెసేజ్ వచ్చింది. కానీ ఆ మెసేజ్‌లో ఉన్న ఒక చిన్న తప్పును ఆమె గమనించింది. అనుమానం రావడంతో ఆ మోసం నుంచి ఆమె తప్పించుకోగలిగింది. కానీ అందరికీ ఆమెలాంటి పరిశీలన ఓపిక తెలివి ఉండకపోవచ్చు. సురక్షితంగా ఉండాలంటే ఏం చేయాలి.. ఎవరైనా తెలియని వ్యక్తులు ఫోన్ చేసినా, మెసేజ్‌లు పంపినా చాలా జాగ్రత్తగా ఉండాలి. మీ వ్యక్తిగత వివరాలు, బ్యాంకు అకౌంట్ డీటెయిల్స్ లాంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరితోనూ షేర్ చేసుకోవద్దు. అది ఎంత నమ్మకంగా అనిపించినా తొందరపడొద్దు. డిస్కౌంట్లు, వోచర్లు, క్యాష్ రివార్డులు అంటూ ఆఫర్లు ఇచ్చే లింకులపై అస్సలు క్లిక్ చేయవద్దు.అవి మిమ్మల్ని ట్రాప్ చేయడానికే అని గుర్తుంచుకోవాలి. యాప్స్ డౌన్‌లోడ్ చేసుకునేటప్పుడు నమ్మకమైన ప్లే స్టోర్ లేదా యాప్ స్టోర్ వంటి వాటి నుంచే చేసుకోవాలి. ఎక్కడ పడితే అక్కడ దొరికే యాప్స్ అస్సలు వద్దు. ఎందుకంటే ఆ యాప్‌లు మీ ఫోన్ కెమెరా, ఫొటో గ్యాలరీ వంటి వాటికి యాక్సెస్ తీసుకుంటాయి.వాటితో స్కామర్లు కేవైసీ మోసాలు చేస్తారు. ఒకవేళ మీకు ఏదైనా అనుమానాస్పదమైన ఫోన్ కాల్ వస్తే, వెంటనే స్పందించవద్దు. ముందు ఆ విషయాన్ని అధి కారిక మార్గాల ద్వారా క్రాస్ చెక్ చేసుకోవాలి. అవసరమైతే వస్తే అధికారులకు ఫోన్ చేయాలి. అప్పుడే మోసాల బారిన పడకుండా సురక్షితం గా ఉండగలరు. కాల్ మెర్జింగ్ స్కామ్ ఈ ట్రిక్‌లో స్కామర్ మీకు ఫోన్ చేస్తాడు. తెలిసిన వ్యక్తిలా మాట్లాడుతూ ఏదో ఒక ఈవెంట్ కవర్ చేయమని అడుగుతాడు.




మీరు మాట్లాడుతుండ˘గానే మరో నంబర్ నుంచి మీకు కాల్ వస్తుంది. అప్పుడు స్కామర్ రెండో కాల్ ఏదో వీఐపీ నుంచి అని నమ్మించి, రెండు కాల్స్‌ను మెర్జ్ చేయమని అడుగుతాడు. మీరు మెర్జ్ చేయగానే, హ్యాకర్ మీ మాటలు వింటూ ఉంటాడు. మీరు బ్యాంకు నుంచి గానీ, వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి యాప్‌ల నుంచి గానీ వచ్చే ఓటీపీలను చెప్పేస్తే అవి వాళ్లకు తెలిసిపోతాయి. అంతే, మీ అకౌంట్లు హ్యాక్ చేసి డబ్బు కొట్టేస్తారు. మీ ఫ్రెండ్‌కి ఫ్రెండ్‌ని అని కూడా చెప్తారు జాగ్రత్త. మాల్వేర్ స్కామ్ హ్యాకర్లు ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజీ ఫైల్స్‌లో, రిమోట్ యాక్సెస్ ట్రోజన్‌లు )లో మాల్వేర్‌ను దాచిపెడతారు. ఈ మాల్వేర్‌తో స్కామర్లు మీ ఫోన్‌ను మీకు తెలియకుండానే కంట్రోల్ చేయగలరు. ఉదాహరణకు, గతేడాది మే 21న హసన్ సబ్-డివిజన్‌కు చెందిన ఒక డీఎస్పీ ఏకంగా రూ.15.98 లక్షలు పోగొట్టుకున్నారు. ఆయన ఒక నేషనలైజ్డ్ బ్యాంకు నుంచి వచ్చినట్లుగా ఉన్న మెసేజ్‌లోని లింక్ ద్వారా ఒక యాప్ ఇన్‌స్టాల్ చేసుకు న్నారు. ఆ లింక్‌లో మాల్వేర్ ఉండటంతో, హ్యాకర్లు ఆయన ఫోన్‌లోకి ఈజీగా ఎంటర్ అయిపోయారు.

# మెంటల్ మాస్ మ్యాచ్- రెండు సూపర్ ఓవర్లు: నరాలు తెంచిన దక్షిణాఫ్రికా: హీరో అతడే

అసలు సిసలు టీ20 మజా చూపిన మ్యాచ్ ఇది. దకిరిుణాఫ్రికా- ఆఫ్ఘనిస్తాన్ మధ్య సాగిన పోరు ఇది. సీట్ ఎడ్జ్, నెయిల్ బైటింగ్.. వంటి ఎన్ని పదాలు ఉంటే అన్నీ వాడేయొచ్చు. రెండు సూపర్ ఓవర్ల మ్యాచ్ అంటే మాటల్లో వర్ణించడం అసాధ్యం. రెండు సార్లు స్కోర్ సమం అయ్యాయంటే దీని తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. 187 పరుగుల వద్ద స్కోర్ సమం కాగా.. అది సూపర్ ఓవర్ కు దారి తీసింది. అక్కడా స్కోర్ సమమే అయింది. దీంతో రెండో సూపర్ ఓవర్ ఆడాల్సొచ్చింది. అందులో కూడా సిక్సర్ల వర్షం కురిసింది.తొలుత బ్యాటింగ్ కు దిగిన దక్షిణాఫ్రికా ప్రారంభంలో చెలరేగింది గానీ.. ఆఫ్ఘనిస్తాన్ బౌలర్లు దూకుడు ప్రదర్శించడంతో దాన్ని కొనసాగించలేకపోయింది. నిర్ణీత 20 ఓవర్లల్లో ఆరు వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. జట్టు స్కోరు 12 పరుగుల వద్ద ఉన్నప్పుడు ఓపెనర్ ఎయిడెన్ మార్క్ రమ్ అవుట్ అయ్యాడు. ఆ తర్వాత ఆ జట్టు వెనుదిరిగి చూసుకోలేదు. మరో ఓపెనర్ క్వింటన్ డికాక్, టాప్ ఆర్డర్ బ్యాటర్ రియాని రికెల్టన్ దమ్ము దులిపారు. డికాక్- 59 (41 బంతుల్లో 3 సిక్సర్లు, 5 ఫోర్లు), రికెల్టన్- 61 (28 బంతుల్లో 4 సిక్సర్లు, 5 ఫోర్లు) చెలరేగారు.వీరిద్దరూ అవుట్ అయ్యాక ఆ స్థాయిలో ఎవరూ ఆడలేకపోయారు. డెవాల్డ్ బ్రెవిస్- 23, డేవిడ్ మిల్లర్- 20 (నాటౌట్), ట్రిస్టన్ స్టబ్స్- 1, మార్కొ జెన్ సెన్- 16 పరుగుల చేశారు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన ఆఫ్ఘనిస్తాన్ కూడా తడబడింది. ఓపెనర్ రహ్మతుల్లా గుర్బాజ్ ఒక్కడే పోరాడాడు. 42 బంతుల్లో ఏడు సిక్సర్లు, నాలుగు ఫోర్లతో 84 పరుగులు బాదాడు. గుల్బదిన్ నాయబ్- 0, సేదికుల్లా అటల్- 0, డార్విష్ రసూలీ- 15, అజ్మతుల్లా ఒమర్జాయ్- 22, మహ్మద్ నబీ- 5, రషీద్ ఖాన్- 20, నూర్ అహ్మద్- 15, ఫజల్ హక్ ఫారూఖీ- 0 పరుగులు చేశారు.చివరి ఓవర్ లో హైడ్రామా చోటు చేసుకుంది. గెలవడానికి 13 పరుగులు చేయాల్సిన దశలో చివరి ఓవర్ ను వేసిన రబడ ఒత్తిడికి గురయ్యాడు. తొలి రెండు బంతులను వైడ్ వేశాడు. దీంతో రెండు అదనపు పరుగులు, బంతులు లభించాయి. రెండో బంతిని నూర్ సిక్స్ గా మలిచాడు. నాలుగో బంతికి ఒక నోబాల్, రెండు పరుగులు లభించాయి.




దీంతో ఆఫ్ఘనిస్తాన్ గెలుపు ఖాయమనుకుంటుండగా.. రబడ మెరుపు వేగంతో చేసిన రనౌట్ కు నూర్ అహ్మద్ రనౌట్ అయ్యాడు. దీంతో స్కోర్ సమమైంది.ఇది సూపర్ ఓవర్ కు దారి తీసింది. ఎంగిడి సూపర్ ఓవర్ వేశాడు. అజ్మతుల్లా తొలి బంతిని బౌండరీ, రెండో బంతికి సిక్స్ సాధించాడు. అయిదో బంతి కూడా బౌండరీ దాటడంతో సూపర్ ఓవర్ లో మొత్తం 17 పరుగులు లభించాయి ఆఫ్ఘనిస్తాన్ కు. గెలవడానికి 18 పరుగులు చేయాల్సిన దశలో మిల్లర్, బ్రెవిస్ బ్యాటింగ్ కు దిగారు. తొలి బంతికి మిల్లర్ సింగిల్ తీశాడు. రెండో బంతిని బ్రెవిస్ సిక్స్ గా మలిచాడు గానీ ఆ తర్వాతి బంతికే అవుట్ అయ్యాడు.అతని స్థానంలో బ్యాటింగ్ కు వచ్చిన స్టబ్స్ బౌండరీ.. నాలుగో బంతిని బౌండరీకి తరలించాడు. అయిదో బంతి యార్కర్ పడటంతో పరుగులేవీ రాలేదు. ఆరో బంతిని స్టబ్స్ సిక్స్ బాదాడు. దీంతో 17 పరుగులొచ్చాయి. స్కోర్ మళ్లీ సమమైంది. దీంతో మరో సూపర్ ఓవర్ వేయాల్సి వచ్చింది.ఈ సారి దక్షిణాఫ్రికా బ్యాటింగ్ కు దిగింది. అజ్మతుల్లా బౌలింగ్ చేశాడు. తొలి బంతిని స్టబ్స్ సిక్స్ బాదాడు.రెండు, మూడు బంతులకు మూడు పరుగులొచ్చాయి. నాలుగో బంతిని ఈ సారి మిల్లర్ సిక్స్ కొట్టాడు. దీంతో నాలుగు బంతులకే 15 పరుగులొచ్చాయి. అయిదో బంతిని మిల్లర్ మళ్లీ ఫెన్సింగ్ దాటించడంతో స్కోర్ ఎకాఎకిన 21కి చేరింది. చివరి బంతికి రెండు పరుగులు తీశాడు మిల్లర్.దీంతో ఆఫ్ఘనిస్తాన్ గెవడానికి 24 పరుగులు అవసరం అయ్యాయి. కేశవ్ మహరాజ్ ఈ సారి బంతి అందుకున్నాడు. తొలి బంతికి పరుగులేవీ రాలేదు. రెండో బంతికి మహ్మద్ నబీ అవుట్ అయ్యాడు. మహారాజ్ కే క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అతని స్థానంలో బ్యాటింగ్ కు దిగిన గుర్బాజ్ 3, 4, 5 బంతులను సిక్స్ గా మలిచాడు. చివరి బంతిని వైడ్ గా వేశాడు మహరాజ్. దీంతో ఓ పరుగు, ఓ బంతి ఎక్స్ ట్రాగా వచ్చాయి. ఆరో బంతికి గుర్బాజ్ అవుట్ కావడంతో ఆఫ్ఘన్ ఇన్నింగ్ కు 19 పరుగుల వద్ద తెరపడింది.

# భారత్ పాక్ మ్యాచ్ కు భారీ క్రేజ్.. లక్ష పెట్టాల్సిందేనా..






మరో నాలుగు రోజుల్లో శ్రీలంక రాజధాని కొలంబోలో జరగనున్న టీ20 వరల్డ్ కప్ భారత్-పాక్ మ్యాచ్ క్రేజ్ అంతకంతకూ పెరిగిపోతోంది. నిన్న మొన్నటివరకూ ఈ మ్యాచ్ జరుగుతుందో, లేదో అన్న ఉత్కంఠతో అభిమానులు టికెట్లు కొనాలంటేనే జంకారు. కానీ తాజాగా ఐసీసీ జోక్యంతో పాక్ దిగొచ్చింది. దీంతో యథావిధిగా ఈ మ్యాచ్ జరగబోతోంది. ఈ నేపథ్యంలో హడావిడిగా ఈ మ్యాచ్ కోసం అభిమానులు ఇప్పుడు కొలంబోకు పరుగులు తీస్తున్నారు.

గతంలో భారత్-పాక్ మ్యాచ్ లకు భారీ క్రేజ్ ఉండేది. మ్యాచ్ చూసేందుకు అభిమానులు ఎక్కడెక్కడి నుంచో తరలివచ్చేవారు. అలాగే ఆఫీసులకు సెలవులు పెట్టి మరీ మ్యాచ్ చూసేందుకు టీవీలకు అతుక్కుపోయేవారు. కొన్ని ఆఫీసులు సెలవులు కూడా ఇచ్చేసేవి. కానీ గత కొన్నేళ్లుగా అనూహ్యంగా భారత్-పాక్ మ్యాచ్ ల సంఖ్య తగ్గిపోవడం, ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరగడం, అడపాదడపా జరుగుతున్న మ్యాచ్ లకు కూడా గతంతో పోలిస్తే ఆదరణ లేకపోవడం జరుగుతోంది. కానీ ఈసారి మాత్రం మారిన పరిస్థితుల్లో ఒక్కసారిగా భారత్-పాక్ మ్యాచ్ కు క్రేజ్ పెరిగింది.ఈ నేపథ్యంలో టీ20వరల్డ్ కప్ ఆడతాం కానీ, భారత్ తో మ్యాచ్ ఆడబోమని కాసేపు గిల్లికజ్జాలు పెట్టుకున్న పాకిస్తాన్ కూడా ఐసీసీ జోక్యంతో వెనక్కి తగ్గింది. దీంతో ఇప్పుడు వరల్డ్ కప్ మ్యాచ్ చూసేందుకు భారత్ లోని వివిధ నగరాల నుంచి కొలంబోకు భారీ సంఖ్యలో అభిమానులు తరలివెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ఎయిర్ లైన్స్ ఛార్జీలు కూడా అమాంతం పెరిగిపోయాయి. ముంబై, ఢిల్లీ నుంచి కొలంబోకు ఇప్పుడు విమాన టికెట్ ధర ఏకంగా లక్షకు చేరింది.

సాధారణంగా ఢిల్లీ నుండి కొలంబో ప్రయాణానికి సాధారణంగా రూ.30,000 ఖర్చవుతుంది, ఇప్పుడు ఇది కాస్తా రూ.90వేలు దాటిపోతోంది. అలాగే బిజినెస్ క్లాస్ విమాన ఛార్జీలు దాదాపు 2 లక్షలకు చేరిపోయినట్లు తెలుస్తోంది. ఢిల్లీ నుండి శ్రీలంక ఎయిర్‌లైన్స్‌లో వన్-వే ఎకానమీ సీటుకు నాన్-స్టాప్ విమానం ఇప్పుడు 65 వేల నుంచి లక్షా 45వేలు టికెట్ పలుకుతోంది. అలాగే ముంబై నుండి కొలంబోకు 3 గంటల ప్రయాణ టికెట్ కు ఫిబ్రవరి 15న 40 వేల వరకూ ఖర్చవుతోంది. ఈ ఛార్జీల మోత వచ్చే రెండు, మూడు రోజుల్లో ఇంకా పెరిగే ఛాన్స్ ఉంది.

# పాకిస్తాన్ మిస్టరీ బౌలర్ ఫ్యాక్టర్: మనోళ్లు ఇతగాడిని ఎలా ఫేస్ చేస్తారో గానీ..

టీ20 వరల్డ్ కప్ లో భాగంగా భారత్- పాకిస్తాన్ మధ్య జరగాల్సిన మ్యాచ్ పై నెలకొన్న ఉత్కంఠతకు తెర పడింది. మొన్నటిదాకా బెట్టు చేసిన పాకిస్తాన్ మెట్టు దిగింది. ఐసీసీ ఇచ్చిన ధమ్కీ కి బెదిరిపోయింది. ఈ మ్యాచ్ ఆడకపోతే భారీగా పెనాల్టీ విధించాల్సి ఉంటుందంటూ హెచ్చరించింది ఐసీసీ. దీని దెబ్బకు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు దిగొచ్చింది. భారత్ తో మ్యాచ్ ఆడటానికి అంగీకరించింది. దీంతో ఈ నెల 15వ తేదీన కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో ఈ ఆర్క్ రైవల్ మ్యాచ్ జరగనుంది.ఈ మ్యాచ్ లో బౌలర్ ఉస్మాన్ తారిఖ్ ను నమ్ముకుంది పాకిస్తాన్. టీ20 ప్రపంచకప్‌లో అమెరికాపై మ్యాచ్ విజయాన్ని అందించాడీ స్పిన్ బౌలర్. అద్భుత ప్రదర్శనతో సంచలనం సృష్టించాడు. అతని అసాధారణ బౌలింగ్ 'చకింగ్' చర్చలకు దారితీసింది గానీ.. ఐసీసీ నిర్వహించిన బయోమెకానికల్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాడు. దీంతో అతని బౌలింగ్ యాక్షన్ చట్టబద్ధమని తేలింది. మిడిల్ ఓవర్లలో వికెట్లు తీయగల ఈ ఎక్స్-ఫాక్టర్.. పాకిస్తాన్ జట్టులో కీలక పాత్ర పోషిస్తాడనే అంచనాలు ఉన్నాయి.




ఎంఎస్ ధోనీ జీవిత చరిత్ర ఆధారంగా తీసిన సినిమా అతన్ని క్రికెట్ వైపు నడిపించింది. ధోనీ స్ఫూర్తితో.. క్రికెట్ లో అడుగు పెట్టాడు. క్రికెట్‌ను వృత్తిగా ఎంచుకోవడం అతని కెరీర్‌లో కీలక మలుపు. సెలెక్టర్ల దృష్టికి రాకముందే అతని అసాధారణ బౌలింగ్ వీడియోలు ఆన్‌లైన్‌లో వైరల్ అయ్యాయి. అతని బౌలింగ్ వైవిధ్యమే క్లబ్, లీగ్ అవకాశాలను తెచ్చిపెట్టింది. ఫ్రాంచైజీ లీగ్ లలో ఆడి నైపుణ్యానికి మరింత పదును పెట్టుకున్న తారిఖ్, బలమైన బ్యాటింగ్ లైనప్‌లను ఎదుర్కొని అంతర్జాతీయ స్థాయికి వేగంగా చేరుకున్నాడు.తారిఖ్ బౌలింగ్ యాక్షన్ ప్రత్యేకతే.. అతనిపై అందరి చూపూ తిప్పుకొనేలా చేసింది. క్రీజ్ వద్ద ఆగి, స్లింగీ మోషన్‌తో బంతిని వేస్తాడు. స్లో మోషన్‌లో ఇది నాటకీయంగా కనిపిస్తుంది. బయోమెకానికల్ నిబంధనలకు లోబడి ఉన్నా గానీ చూడ్డానికి చకింగ్ లా కనిపిస్తుంది. ఐసీసీ నిర్వహించిన బయోమెకానికల్ అసెస్మెంట్ లో అతను ఉత్తీర్ణత సాధించాడు.టీ20 ఇంటర్నేషనల్స్ పై మంచి ట్రాక్ రికార్డు ఉంది తారిఖ్ కు. డబుల్ డిజిట్ వికెట్లు, అద్భుతమైన ఎకానమీ రేట్‌తో మిడిల్ ఓవర్లలో కీలక వికెట్లు తీయగల అతని నైపుణ్యం అతనికి ఉంది. టీ20 ప్రపంచకప్‌లో అమెరికాపై మూడు వికెట్లు పడగొట్టాడు. ఒత్తిడిలోనూ తారిఖ్ ప్రశాంతంగా, ప్రభావవంతంగా రాణించగలడని పాకిస్తాన్ మాజీ క్రికెటర్లు కితాబిస్తోన్నారు. అతడి బౌలింగ్ యాక్షన్ బ్యాటర్లను కొంత తికమకకు గురి చేస్తుందని, ఇది ప్లస్ పాయింట్ అని చెబుతున్నారు.

# బెన్ స్టోక్స్ ఫేషియల్ సర్జరీ.. అంత అవసరం ఏమొచ్చింది

ఇంగ్లాండ్ టెస్ట్ కెప్టెన్, స్టార్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్.. ఫేషియల్ సర్జరీ చేయించుకున్నాడు. ఈ సర్జరీ విజయవంతమైంది. ముఖానికి గాయం కావడంతో అతనికి ఈ సర్జరీ అవస రమైంది. ఈ విషయాన్ని స్టోక్స్ స్వయంగా వెల్లడించాడు. తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ లో దీనికి సంబంధించిన సమాచారాన్ని పోస్ట్ చేశాడు. గాయంపై తాజా సమాచారాన్ని తెలి యజేశాడు. "చూడటానికి అలా అనిపించకపోవచ్చు గానీ.. సర్జరీ విజయవంతమైంది" అని కామెంట్స్ దీనికి యాడ్ చేశాడు.ఈ ఆపరేషన్ విషయాన్ని బెన్ స్టోక్స్ కిందటి వారమే సోషల్ మీడియా ద్వారా వెల్లడించాడు. గాయం గురించి వివరించాడు. "బంతి పరిస్థితి చూస్తే మీకు అర్థమవుతుంది" అని సరదాగా వ్యాఖ్యానించారు. యాషెస్ టెస్ట్ సిరీస్ లో భాగంగా కిందటి నెల ఆస్ట్రేలియాతో జరిగిన అయిదో మ్యాచ్ అతో అతను గాయపడ్డాడు. అప్పుడు జరిగిన అడక్టార్ గాయం నుంచి ఇంకా కోలుకోలేదు. ఫలితంగా ప్రస్తుతం జరుగుతున్న టీ20 వరల్డ్ కప్ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది.2023 ప్రపంచ కప్ తర్వాత వన్డే ఇంటర్నేషనల్స్ కు దూరం అయ్యాడు స్టోక్స్. అప్పటి నుంచి ఇంగ్లాండ్ తరపున వైట్-బాల్ క్రికెట్ ఆడట్లేదు. అలాగే ప్రస్తుత టీ20 ప్రపంచ కప్‌కు కూడా ఎంపిక కాలేదు. జూన్‌లో న్యూజిలాండ్‌తో జరిగే ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌లో స్టోక్స్ అంతర్జాతీయ క్రికెట్‌కు తిరిగి రావాలని భావిస్తోన్నాడు. దీనికంటే ముందు దుర్హమ్ తరపున కౌంటీ



ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ లో అతను ఆడే అవకాశం ఉంది.ఫిబ్రవరి-మార్చిలో అబుదాబిలో పాకిస్థాన్ షాహీన్స్‌తో జరిగే వైట్ బాల్ సిరీస్‌కు ఇంగ్లాండ్ లయన్స్ కోచింగ్ స్టాఫ్‌లో స్టోక్స్, మొయిన్ అలీ, ఆండ్రూ ఫ్లింటాఫ్‌తో కలిసి ఆడాల్సి ఉంది. ఈ సిరీస్ కోసం 17 మందితో కూడిన టీ20, 16 మందితో కూడిన వన్డే టీమ్ టీమ్ ను ఇదివరకే ప్రకటించారు.ఇంగ్లాండ్ లయన్స్ టీ20 జట్టు: సన్నీ బేకర్, లూక్ బెంకన్‌స్టెయిన్, జేమ్స్ కోల్స్, సామ్ కుక్, జోర్డాన్ కాక్స్ (కెప్టెన్), స్కాట్ కర్రి, కాల్విన్ హారిసన్, ఎడ్డీ జాక్, సాఖిబ్ మహమూద్, బెన్ మెక్‌కిన్నే, టామ్ మూర్స్, డాన్ మౌస్లీ, మాట్ రెవిస్, విల్ స్మీడ్, నాథన్ సోటర్, మిచెల్ స్టాన్లీ, ఆసా ట్రైబ్.

ఇంగ్లండ్ లయన్స్ వన్డే టీమ్: సన్నీ బేకర్, లూక్ బెంకన్‌స్టెయిన్, జేమ్స్ కోల్స్, సామ్ కుక్, జోర్డాన్ కాక్స్, స్కాట్ కర్రి, కాల్విన్ హారిసన్, ఎడ్డీ జాక్, బెన్ మెక్‌కిన్నే, డాన్ మౌస్లీ (కెప్టెన్), లియామ్ ప్యాటర్సన్-వైట్, మాథ్యూ పాట్స్, మాట్ రెవిస్, జేమ్స్ రేవ్, మిచెల్ స్టాన్లీ, ఆసా ట్రైబ్, జేమ్స్ వార్టన్.


# నవ్వాపుకుంటున్నావ్ కదరా: 15వ తేదీ ఉంటదిలే..పాక్‌కు రక్త కన్నీరే



టీ20 ప్రపంచకప్ 2026లో భారత్‌తో జరగాల్సిన మ్యాచ్‌ను బహిష్కరించాలన్న తన నిర్ణయం నుంచి పాకిస్తాన్ చివరకు వెనక్కి తగ్గింది. ఫిబ్రవరి 15న కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో భారత్-పాకిస్తాన్ మ్యాచ్ జరగనుంది.ఈ నిర్ణయానికి ముందు పలు వారాలపాటు అనిశ్చితి నెలకొంది. పాకిస్తాన్ మొదట భారత్‌తో ఆడబోమని స్పష్టం చేసింది. అయితే, ఐసీసీ, శ్రీలంక క్రికెట్ ఇతర సభ్య దేశాల బోర్డులతో జరిగిన చర్చల అనంతరం పాకిస్తాన్ టీమిండియాతో మ్యాచ్ ఆడటానికి అంగీకరించింది. దీంతో వివాదానికి తెరపడింది.

ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్‌పాకిస్తాన్ ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేస్తూ, ప్రధాని షెహబాజ్ షరీఫ్ భారత జట్టుతో మ్యాచ్‌లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వెల్లడించింది. సల్మాన్ అలీ ఆఘా నేతృత్వంలోని జట్టు ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్‌లో పాల్గొనడానికి అనుమతి పొందింది.అయితే ఐసీసీపై అలిగి తామేదో సాధించేశామనే ఫీలింగ్‌లో పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అలానే పాకిస్తాన్ ప్రభుత్వం ఉంది. భారత్‌తో మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేసి ఐసీసీపై పైచేయి సాధించామనే భావనలో పాక్ ఉంది.ఇదిలా ఉండగా, పాకిస్తాన్ సూపర్ లీగ్ 2026 వేలం సందర్భంగా జరిగిన ఒక సంఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. భారత్-పాకిస్తాన్ వివాదంలో ఐసీసీని "మోకాళ్లపై నిలబెట్టారని" అంటూ ఒక రిపోర్టర్ పీసీబీ చీఫ్ పై పొగడ్తల వర్షం కురిపించాడు.ఆ సమయంలో నక్వీ పక్కనే కూర్చున్న ముల్తాన్ సుల్తాన్స్ కొత్త యజమాని అషాన్ తాహిర్ ఆ వ్యాఖ్యలు విని నవ్వును ఆపుకోవడానికి ప్రయత్నించిన దృశ్యం కెమెరాల్లో చిక్కింది.ఆ వ్యక్తి స్పందనతో వీడియో క్షణాల్లో వైరల్ అయ్యింది.వైరల్ వీడియోపై 'ఎక్స్' వేదికగా నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు.రిపోర్టర్ నక్వీని ప్రశంసలతో పొగడటం, ఆ పక్కనే ఉన్న మనిషి దానికి ఎగబడి నవ్వడం.. ఇదంతో చూస్తే చాలా ఎబెట్టుగా ఉందని పలువురు నెటిజెన్లు కామెంట్ చేశారు. వాస్తవానికి ఏం జరిగిందో ప్రపంచం మొత్తానికి తెలుసని.. పీసీబీ చీఫ్ వద్ద మెహర్బానీ కోసం ఆ రిపోర్టర్ ఆకాశానికెత్తేసినట్లుందని మరికొందరు నెటిజెన్లు అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉంటే భారత్‌తో ఆడిన ప్రతిసారీ పాకిస్తాన్‌కు భంగపాటు తప్పడం లేదని ఈ సారి ఓడి మళ్లీ తమ సొంత గడ్డపై ప్రజల ఆగ్రహానికి గురికావడం ఇష్టం లేకే... బంగ్లాదేశ్‌ను బూచిగా చూపించి తప్పించుకునే ప్రయత్నం చేసిందని స్పష్టంగా అర్థమవుతోందని క్రీడా విశ్లేషకులు చెబుతున్నారు.ఇక ఇదే ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన పీసీబీ చీఫ్ నక్వీ బంగ్లాదేశ్‌కు జరిగిన అవమానం తమ సోదరులకు జరిగినట్లుగా భావించామని చెప్పుకొచ్చారు. అందుకే బంగ్లాదేశ్‌కు అండగా నిలబడి వారికి గౌరవం తెచ్చేందుకు భారత్‌తో మ్యాచ్ ఆడకూడదనే నిర్ణయానికి వచ్చినట్లు వెల్లడించారు.

# బంగారం ధరల్లో మళ్లీ.. బయ్యర్లల్లో అయోమయం



దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు మరోసారి పెరిగాయి. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ ఈ ఉదయం సుమారు ఒక శాతం మేర పెరుగుదల కనిపించింది. 10 గ్రాములకు 1,57,975 రూపాయలకు చేరింది. అదే సమయంలో వెండి ధర 3.12 శాతం పెరిగింది. కిలోకు 2,60,433 రూపాయలకు ఎగబాకింది. స్పాట్ మార్కెట్‌లో వెండి కిలోకు సుమారు 2,60,500లకు ట్రేడ్ అవుతోంది. డాలర్ బలపడటం, అమెరికా మార్కెట్ స్థితిగతులు దీన్ని ప్రభావితం చేస్తోన్నాయి.

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలను పరిశీలిస్తే- ఢిల్లీ, జైపూర్ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు 1,45,000, 24 క్యా రెట్లు 1,58,560 రూపాయలుగా నమోదైంది. అహ్మదాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం రూ. 1,45,300, 24 క్యారెట్లు రూ. 1,58 ,460 పలుకుతోంది. పూణే, ముంబై, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, కోల్‌కతా నగరాల్లో 22 క్యారెట్ల బంగారం లభిస్తోంది.

# ఇప్పటివరకు చేయని పవర్ ఫుల్ రోల్ లో టాలీవుడ్ స్టార్: స్ట్రాంగ్ ఫస్ట్ ఇంప్రెషన్..





నిఖిల్ సిద్దార్థ్ నటిస్తోన్న అప్ కమింగ్ మూవీ.. స్వయంభూ. పీరియడ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోన్న సినిమా ఇది. భరత్ కృష్ణమాచారి దర్శకుడు. సంయుక్త మీనన్, నభా నటేష్, సుబ్బ రాజు, సునీల్ కీలక పాత్రల్లో నటిస్తోన్నారు. రవి బస్రూర్ సంగీతాన్ని సమకూర్చారు. తాజాగా ఈ చిత్రం టీజర్.. విడుదల అయింది. సినిమా ప్రపంచాన్ని ఆవిష్కరించింది. భారీ అంచనాలను రేకెత్తించింది. చీకటి ఆవరించినప్పుడు, అభేద్యమైన యోధుడు స్వయంభూగా అవతరిస్తాడు. ధైర్యాన్ని నమ్మి, ధర్మాన్ని రక్షించడానికి పోరాడతాడనేది ఈ మూవీ కాన్సెప్ట్.భువన్, శ్రీకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ సినిమా క్రీస్తు శకం 985 నాటి ఓ వారియర్ బ్యాక్ గ్రౌండ్ కథతో చిత్రీకరణ జరుపుకొంటోంది. చక్రవర్తుల విధిని నిర్దేశించే 'సెంగోల్' అనే అజేయమైన రాజదండం చుట్టూ కథ అల్లుకుంది. ఓ యోధుడిగా నిఖిల్ నటిస్తోన్నాడు. ఈ క్యారెక్టర్ కోసం పూర్తిగా మేకోవర్ అయ్యాడు. సాంకేతికంగా స్వయంభూ ప్రపంచ స్థాయి యాక్షన్ కొరియోగ్రఫీ, అత్యున్నత నిర్మాణ విలువలతో తెరకెక్కుతోందనేది టీజర్ చెప్పకనే చెప్పినట్టయింది .ఏప్రిల్ 10వ తేదీన 10 భాషల్లో విడుదల కాబోతోంది. ఆరంభం నుంచే ఓ భారీ పీరియాడికల్ ప్రపంచాన్ని పరిచయం చేసిందీ టీజర్. నిర్మాణ విలువలు, 900 దశకం నాటి వాతావరణం సహా మొత్తం ప్రెజెంటేషన్ ఆకట్టుకుంది. ప్రతీ ఫ్రేమ్ సినిమాటిక్‌గా అనిపించింది. యాక్షన్ సన్నివేశాలు సినిమాకు పాత్రకు మరింత బలాన్ని చేకూర్చడం ఖాయంగా కనిపిస్తోందీ టీజర్ చూస్తే. నిఖిల్.. ఇదివరకెప్పుడూ చేయని పవర్ ఫుల్ కొత్త అవతార్‌లో కనిపించాడు. అతని రూపం, బాడీ లాంగ్వేజ్.. క్యారెక్టర్ పై అతనికున్న ప్యాషన్ ను చూపింది.

## నిఖిల్ మా వాడు అని గర్వంగా చెప్పుకుంటారు



టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ కు కార్తికేయ2 సినిమా తర్వాత పాన్ ఇండియా స్థాయిలో విపరీతమైన క్రేజ్ వచ్చింది. అంతకుముందు వరకు టాలీవుడ్‌కే పరిచయమైన నిఖిల్, కార్తికేయ2 తర్వాత దేశ వ్యాప్తంగా అందరికీ పరిచయమయ్యారు. కార్తికేయ2 తర్వాత నిఖిల్ ఒకట్రెండు సినిమాలు చేశారు కానీ అవి ఆడియన్స్ ను మెప్పించలేకపోయాయి.అలాంటి నిఖిల్ నుంచి రెండేళ్లుగా ఏ సినిమా రాలేదు. అయితే తాను రెండేళ్లుగా అందరికీ దూరంగా ఉండటానికి కారణాన్ని నిఖిల్ తాజాగా వెల్లడించారు. నిఖిల్ ప్రస్తుతం స్వయంభు అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. కృష్ణమాచారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ పీరియాడికల్ డ్రామా తెరకెక్కుతుండగా, సంయుక్త మీనన్, నభా నటేష్ ఈ మూవీలో హీరోయిన్లుగా నటిస్తున్నారు.అందరూ అండగా నిలిచారురీసెంట్ గా స్వయంభు టీజర్ లాంచ్ జరగ్గా, ఆ టీజర్లో నిఖిల్ ఈ విషయంపై క్లారిటీ ఇచ్చారు. కార్తికేయ2 లాంటి భారీ విజయానంతరం మరింత గొప్ప సినిమా చేయాలనే పట్టుదలతోనే ఈ నిర్ణయం తీసుకున్నానని, ప్రేక్షకుల అంచనాలను మించి ఉండే కథ, క్యారెక్టర్ కోసం టైమ్ కేటాయించాల్సి వచ్చిందని, ఈ రెండేళ్లలో తాను కనిపించకపోయినా, ఫ్యాన్స్, పరిశ్రమ వర్గాలు తనకు అండగా నిలిచాయని ఆయన ఎమోషనల్ అయ్యారు. 1000 ఏళ్ల కిందట రాయలసీమ ప్రాంతానికి చెందిన కృష్ణ అనే యోధుడి గాథను ఆధారంగా చేసుకుని ఈ కథ రూపొందిందని నిఖిల్ తెలిపారు. చరిత్రలో పేరుకే పరిమితమైన యోధుల త్యాగాలను బిగ్ స్క్రీన్ పై ప్రతిష్టాత్మకంగా చూపించాలనే ఉద్దేశంతో స్వయంభు మూవీని రూపొందిస్తున్నామన్నారు. అల్లరిగా తిరిగే యువకుడు ఎలా యోధుడిగా మారి, రాజ్యాలను శాసించే స్థాయికి నిఖిల్ తెలిపారు.

## జన నాయగన్: వెనక్కి తగ్గిన నిర్మాతలు.. విడుదలకు లైన్ క్లియర్



జన నాయగన్.. ప్రముఖ కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ దళపతి చివరి సినిమాగా వస్తున్న ఈ సినిమాకు హెచ్.వినోత్ దర్శకత్వం వహించారు. కెవిఎన్ ప్రొడక్షన్ బ్యానర్ పై వెంకట్ కే నారాయణ భారీ బడ్జెట్ తో నిర్మించిన ఈ సినిమా ఈ ఏడాది సంక్రాంతి సందర్భంగా జనవరి 9వ తేదీన విడుదల కావాల్సి ఉండగా.. సెన్సార్ కారణంగా వాయిదా పడింది.. ఇక అప్పటినుండి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం సర్టిఫికేషన్ కి అలాగే చిత్ర నిర్మాతలకి మధ్య జరిగిన చట్టపరమైన వాగ్వాదం ఎంతకు దారితీసిందో అందరికీ తెలిసిందే. అయితే ఇప్పుడు ఆ వివాదం కాస్త ముగిసింది. నిర్మాతలు జదీఖీజ పై వేసిన పిటిషన్ ను ఉపసంహరించుకోవడానికి చిత్ర బృందానికి మద్రాస్ హైకోర్టు అనుమతి ఇచ్చింది.ఈ మేరకు కెవిఎన్ ప్రొడక్షన్ తరఫున కేసు వాదిస్తున్న న్యాయవాది విజయన్ సుబ్రహ్మణ్యం కేసును ఉపసంహరించుకోవాలని కోరుతూ హైకోర్టు రిజిస్ట్రీకి లేఖ రాశారు. అందులో "సినిమాను మరోసారి రివైజింగ్ కమిటీకి పంపి, సమీక్ష ప్రక్రియను కొనసాగించాలని నిర్ణయించుకున్నాము. సి బి ఎఫ్ సి కి వ్యతిరేకంగా వేసిన పిటిషన్ ను విత్ డ్రా చేసుకుంటాము. ఇకపై చట్టపరమైన చర్యలను కొనసాగించడం లేదు" అంటూ నిర్మాతలు లేఖలో పేర్కొన్నారు. ఇక దీంతో ఈ అభ్యర్థనను జస్టిస్ పిటి ఆశ పరిశీలించి నిర్మాతల అభ్యర్థనకు అనుమతి ఇచ్చారు. దీంతో సిబిఎఫ్సి కి వ్యతిరేకంగా వేసిన పిటిషన్ విత్డ్రా అయింది.

# దిల్ రాజు క్యాంప్ ఓన్ మూవీ ఏమైంది



టాలీవుడ్‌లో పేరుమోసిన సంస్థల్లో స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు బ్యానర్ ఒకటి. -దిల్- నుంచి ఇప్పటి వరకు ఎన్నో సూపర్ హిట్‌లు, బ్లాక్ బస్టర్లు, ఫ్యామిలీ సూపర్ హిట్‌లు వచ్చాయి. అదే స్థాయిలో డిజాస్టర్లని కూడా ఎదుర్కొన్నారు. తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్‌తో సినిమా తీయాలని -ఇండియన్ 2-లో భాగం కావాలనుకున్నారు. కానీ టాలీవుడ్ వర్గాల్లో అత్యధిక మంది చెప్పడంతో ఆ నిర్ణయాన్ని విరమించుకున్నారు. ఆ తరువాత కూడా శంకర్‌తో సినిమా చేయాలని బలంగా ఫిక్స్ అయిపోయిన దిల్ రాజు, శిరీష్ ఫైనల్‌గా -గేమ్ ఛేంజర్- మూవీని చేయడం అది బాక్సాఫీస్ వద్ద భారీ డిజాస్టర్ అనిపించుకోవడం తెలిసిందే.ఈ సినిమా దిల్ రాజు, శిరీష్‌కు భారీ నష్టాలని తెచ్చి పెట్టింది. దీని నుంచి ఎలా బయటపడాలని ఆలోచిస్తున్న తరుణంలో -సంక్రాంతికి వస్తున్నాం- సినిమాతో దర్శకుడు అనిల్ రావిపూడి వారిని ఒడ్డున పడేశాడు. ఈ సినిమా గత ఏడాది సంక్రాంతకి విడుదలై సంచలన విజయాన్ని సాధించడమే కాకుండా భారీ లాభాల్ని తెచ్చి పెట్టింది. మళ్లీ వారిలో సరికొత్త జోష్‌ని నింపింది. ప్రస్తుతం విజయ్ దేవరకొండతో -రౌడీ జనార్ధన-, దేవి శ్రీప్రసాద్‌తో -ఎల్లమ్మ- మూవీలని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఇవి షూటింగ్ దశలో ఉన్నాయి.వీటికి ముందే తమ వారసుడు ఆశిష్ హీరోగా -దేత్తడి- మూవీని ప్రకటించారు. ఆదిత్య రావు గంగసాని ఈ మూవీ ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. గత ఏడాది మేలో ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. పక్కా రూటెడ్ స్టోరీతో ఈ సినిమాని తెరపైకి తీసుకొస్తున్నారని ఫస్ట్ లుక్ పోస్టర్‌తోనే క్లారిటీ ఇచ్చారు. -గాండ్ ఫటీతో ఫటీ మగర్ మగర్ నవాబీ నా ఘటీ- అంటూ ఫస్ట్ లుక్ పోస్టర్‌పై ఇచ్చిన క్యాప్షన్ సినిమా ఎంత రాగా ఉంటుందో..ఎంత రూటెడ్‌గా ఉంటుందో స్పష్టం చేసింది.అయితే ఫస్ట్ లుక్ రిలీజ్ అయిన నెలలు కావస్తున్నా ఇంత వరకు ఈ సినిమాకు సంబంధించిన ఎలాంటి సందడి లేదు. అప్ డేట్ లేదు. షూటింగ్ జరుగుతోందా? ..లేదా అనే క్లారిటీ లేకపోవడంతో దిల్ రాజ్ క్యాంప్ వారసుడి మూవీ -దేత్తడి- పరిస్థితి ఏంటనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి. ఈ కామెంట్‌ల నేపథ్యంలో ఈ సినిమాకు సంబంధించిన క్రేజీ అప్ డేట్ తాజాగా బయటికి వచ్చింది. ఇన్నాళ్లుగా హోల్డ్‌లో పెట్టిన ఈ ప్రాజెక్ట్‌ని దిల్ రాజు మొదలు పెట్టినట్టుగా తెలుస్తోంది. టీజర్ గ్లింప్స్ షూట్‌తో టీమ్ షూటింగ్ మొదలు పెట్టినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి.రాకెట్ స్పీడుతో సినిమాని పూర్తి చేసి త్వరలోనే రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. దిల్ రాజు బ్యానర్‌లో ఈ ఏడాది రిలీజ్ కానున్న తొలి సినిమా ఇదే అవుతుందని అంటున్నారు.

## నిఖిల్ స్వయంభూ టీజర్.. ఏ రేంజ్ లో ఉందంటే..




టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా స్వయంభూపై ఆడియన్స్ లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ సినిమాలో సంయుక్త మీనన్, నభా నటేశ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్ పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఆ మూవీ.. సమ్మర్ కానుకగా ఏప్రిల్ 10న విడుదల కానుంది.అయితే రిలీజ్ కు ముందు వరుస అప్డేట్స్ తో మంచి బజ్ క్రియేట్ చేస్తున్న స్వయంభూ మేకర్స్.. తాజాగా టీజర్ ను విడుదల చేశారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారిన టీజర్.. అందరినీ ఆకట్టుకుంటోంది.

# ఐకాన్ స్టార్ సక్సెస్ ను బాలీవుడ్ జీర్ణించుకోవడం లేదా



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం పాన్ ఇండియా రేంజ్ లో దూసుకుపోతున్న టాప్ హీరోల్లో ఒకరని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. పుష్ప సిరీస్ చిత్రాలతో నేషనల్ వైడ్ గా ఓ రేంజ్ లో గుర్తింపు తెచ్చుకున్న బన్నీ.. ముఖ్యంగా హిందీ మార్కెట్ లో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నారు. పుష్ప 2 విజయంతో ఆయన రేంజ్ మరింత పెరిగింది.

అయితే ఇదే సమయంలో సోషల్ మీడియాలో అల్లు అర్జున్ పై నెగెటివ్ ప్రచారం జరుగుతోందన్న చర్చ ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. బాలీవుడ్ వర్గాలు కావాలనే బన్నీ ఇమేజ్ ను దెబ్బతీయాలని చూస్తున్నాయన్న టాక్ వినిపిస్తోంది. ఫేక్ రూమర్స్, కలెక్షన్లపై అనుమానాలు, పర్సనల్ కామెంట్స్.. ఇలా సోషల్ మీడియాలో అనవసరమైన పోస్టులు పెరుగు తున్నాయని అభిమానులు ఆరోపిస్తున్నారు.దీంతో ఐకాన్ స్టార్ సక్సెస్ ను బాలీవుడ్ జీర్ణించుకోలేకపోతుందా అనే ప్రశ్న తలెత్తుతోంది. గతంలో ప్రభాస్ విషయంలో కూడా ఇలాంటి పరిస్థితి కనిపించిందని ఆయన ఫ్యాన్స్ గుర్తు చేస్తున్నారు. పాన్ ఇండియా స్టార్ గా ఎదిగిన తర్వాత డార్లింగ్ పై కూడా నెగెటివ్ ప్రచారం జరిగిందని చెబుతున్నారు. ముఖ్యంగా రీసెంట్ గా ది రాజా సాబ్ విడుదల తర్వాత సోషల్ మీడియాలో అనవసరమైన ట్రోలింగ్ జరిగిందని అభిమానులు అంటున్నారు.ఇప్పుడు అదే తరహాలో అల్లు అర్జున్ టార్గెట్ అవుతున్నారన్న ప్రచారం జరుగుతోంది. అయితే పుష్ప 2 విజయంతో బాలీవుడ్ హీరోలకు సమానంగా బన్నీ మార్కెట్ పెరగడం కొందరు జీర్ణిం చుకోవడం లేదన్న వాదన కూడా వినిపిస్తోంది. నార్త్ లో తెలుగు హీరో సినిమాకు ఇంతటి కలెక్ష న్లు రావడం అక్కడ ఆశ్చర్యానికి గురిచేసిం దని అభిమానులు చెబుతున్నారు. దీంతో కావాలనే నెగెటివ్ స్టోరీలు క్రియేట్ చేస్తున్నారన్న అనుమానిస్తున్నారు.అయితే ఆ ఆరోపణల్లో ఎంతవరకు నిజం ఉందనేది చెప్పలేం. స్టార్ డమ్ పెరిగేకొద్దీ విమర్శలు రావడం సహజమేనని కొందరు సినీ ప్రియులు ఇప్పుడు అభిప్రా యపడు తున్నారు. సోషల్ మీడియా జనరేషన్ లో ఫేక్ న్యూస్, ట్రోల్స్ స్పీడ్ గా వైరల్ అవుతుంటాయి. కాబట్టి ప్రతి విషయాన్ని తప్పుగా చూడటం కూడా సరైనది కాదని అంటున్నారు. మరోవైపు అల్లు అర్జున్ మాత్రం తన పనిపై ఫోకస్ పెట్టి ముందుకు సాగుతున్నారు.సినిమాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటూ పాన్ ఇండియా మార్కెట్ ను మరింత పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఆడియన్స్ సపోర్ట్ ఉన్నంత కాలం ఎలాంటి నెగెటివిటీ ఆయన ఇమేజ్ ను చెబుతున్నారు.

# అప్పుడు నాని.. ఇప్పుడు శ్రీవిష్ణు.. రిజల్ట్ సంగతేంటి



టాలీవుడ్ హీరోలు ఏడాదికి ఒకటి లేదా రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రావడం సహజమే. కానీ ఒకే హీరో నటించిన రెండు చిత్రాలు ఒకే రోజు థియేటర్లలోకి రావడం మాత్రం చాలా అరుదు. ఇప్పుడు యంగ్ హీరో శ్రీవిష్ణు కెరీర్ లో అదే జరగనుంది. ఈసారి తనకు తానే ఆయన పోటీగా దిగడం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది.

శ్రీ విష్ణు లీడ్ రోల్ లో తెరకెక్కుతున్న మృత్యుంజయ్, విష్ణు విన్యాసం చిత్రాలు ఫిబ్రవరి 27న ఒకే రోజు విడుదలకు సిద్ధమయ్యాయి. దీంతో ఇప్పుడు ఆ విషయంపై జోరుగా చర్చ జరుగుతోంది. ఒకే హీరో నుంచి ఒకే రోజు రెండు సినిమాలు ప్రేక్షకుల ముందుకు రానుండడంతో ఏ చిత్రం ఎలాంటి రిజల్ట్ సాధిస్తుందో అన్న విషయంపై ఉత్కంఠ నెలకొంది. అయితే శ్రీ విష్ణు కథల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ తనకంటూ ప్రత్యేక మార్క్ సెట్ చేసుకున్నారు.

కంటెంట్ బేస్డ్ మూవీలు, కామెడీ ఎంటర్టైనర్లు, యాక్షన్ డ్రామాలు ఇలా అన్ని జానర్లలో తన యాక్టింగ్ తో ఆకట్టుకుంటున్నారు. ఇప్పుడు మృత్యుంజయ్ మూవీ యాక్షన్, ఎమోషన్స్ తో సీరియస్ టోన్ లో ఉండనుండగా, విష్ణు విన్యాసం మాత్రం ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా ఫన్ తోపాటు మెసేజ్ ఇచ్చే కథగా రూపొందిందని సమాచారం. రెండు సినిమాలు భిన్న జానర్లలో ఉండటంతో వేర్వేరు ఆడియన్స్ ను టార్గెట్ చేస్తున్నాయి. అందుకే కలెక్షన్లపై పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చని కొందరు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

కానీ థియేటర్ల పంపిణీ, షోల కేటాయింపుల విషయంలో మాత్రం సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. అయితే శ్రీవిష్ణు లాగే గతంలో నేచురల్ స్టార్ నాని కూడా ఒకే రోజు రెండు సినిమాలతో వచ్చారు. 2015 మార్చి 21న ఆయన నటించిన ఎవడే సుబ్రహ్మణ్యం, జెండా పై కపిరాజు చిత్రాలు విడుదలయ్యాయి. అందులో ఎవడే సుబ్రహ్మణ్యం విమర్శకుల ప్రశంసలు అందుకుని మంచి విజయం సాధించగా, జెండా పై కపిరాజు మాత్రం ఆశించిన స్థాయిలో ఆడలేదు.అయినప్పటికీ నానికి ఆ సినిమా కెరీర్ లో మైల్ స్టోన్ మూవీగా నిలిచింది. ఇప్పుడు అదే తరహాలో శ్రీ విష్ణు కూడా రిస్క్ తీసుకుంటూ డబుల్ రిలీజ్ కు రెడీ అవుతున్నారు. దీంతో సోషల్ మీడియాలో ఇప్పటికే శ్రీ విష్ణు జం శ్రీ విష్ణు అంటూ హ్యాష్ ట్యాగ్ ట్రెండ్ అవుతోంది. అయితే కంటెంట్ స్ట్రాంగ్ గా ఉంటే రెండు సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించే అవకాశం ఉందని పలువురు సినీ ప్రియులు అభిప్రాయపడుతున్నారు.మొత్తానికి ఫిబ్రవరి 27వ తేదీన థియేటర్లలో శ్రీ విష్ణు డబుల్ ఎంటర్టైన్మెంట్ ఇవ్వబోతున్నారని చెప్పాలి. మరి ఈ పోటీలో ఒక్క సినిమానే విజయం అందుకుంటుందో? లేక రెండూ హిట్ అవుతాయా? అన్నది తెలియాలంటే మరికొన్ని రోజుల వరకు వేచి చూడాల్సిందే.

## రెడ్ డ్రెస్ లో మానస అందాలు.. ఆ పిక్స్ అదుర్స్



సోషల్ మీడియాను ఈ మధ్య సెలబ్రిటీలు పాపులారిటీ సంపాదించుకోవడానికి ఆయుధంగా మలుచుకుంటున్నారు. అందులో భాగంగానే అందాలు ఆరబోస్తూ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా తమ ట్రెండీ ఫ్యాషన్స్ తో అటు ఫ్యాషన్ ప్రియులను కూడా మెప్పిస్తున్నారు. ముఖ్యంగా తమ డ్రెస్ సెన్స్ తో అమ్మా యిలకు సరికొత్త ఫ్యాషన్ ను పరిచయం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మధ్యకాలంలో కాలేజ్ కి వెళ్ళే అమ్మాయిలు కూడా హీరోయిన్స్ డ్రెస్సింగ్ ను ఫాలో అవుతున్నారు అంటే ఇక సెలబ్రిటీలు ఏ రేంజ్ లో యువతను ఆకట్టుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు. కాలానుకనుగుణంగా చాలా అందంగా తయారవుతూ అభిమానులను ఆకట్టుకుంటున్న ఈ ముద్దుగుమ్మలు.. అటు ఫాలోవర్స్ ని కూడా పెంచుకుంటున్నారు. ఒకవైపు అందాలు ఆరబోస్తూ మరొకవైపు కొన్ని ఉత్పత్తులను ప్రమోట్ చేస్తూ భారీగా ఆదాయాన్ని పెంపొందించుకుంటున్న విషయం తెలిసిందే . ఇదిలా ఉండగా ఇప్పుడు తన అందంతో ఆకట్టుకోవడమే కాకుండా తన సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఇలా ఘాటు మిర్చిలా రెడ్ డ్రెస్ లో ఫోటోలు షేర్ చేసి అందరినీ ఆకట్టుకుంది మానస వారణాసి.అందం , అభినయంతో అభిమానులను ఆకట్టుకునే ఈ చిన్నది సింపుల్ స్మైల్ తో మనసుకు హత్తుకునేలా ఫోటోలకు ఫోజులిచ్చింది. విషయంలోకి వెళ్తే.. సంతోష్ శోభన్ హీరోగా మానస వారణాసి హీరోయిన్గా తెరకెక్కుతున్న చిత్రం కపుల్ ఫ్రెండ్లీ . ఫిబ్రవరి 14వ తేదీన వాలెంటైన్స్ డే సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో ఇటీవల మంగళవారం హైదరాబాదులో ఒక ప్రెస్ మీట్ నిర్వహించింది. చిత్ర బృందం. అందులో భాగంగానే తన అద్భుతమైన డ్రెస్సింగ్ సెన్స్ తో అందర్నీ ఆకట్టుకున్న ఈమె.. అవే ఫోటోలను ఫోటోషూట్ నిర్వ హించి సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఇందులో సింపుల్ స్మైల్ తో ఆకట్టుకుంటూనే మరొకవైపు గార్జియస్ లుక్ లో హృదయాలను దోచుకుంది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794